విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 18 అక్టోబరు 2024 8 పేజీలు

## జాతీయ బ్యాంకుల తరహాలో

# కేడీసీసీ బ్యాంకు సేవలు

విశాలాంధ్ర-మోపిదేవి : జాతీయ బ్యాంకు తరహాలో కేడీసీసీ బ్యాంకు సేవలందిస్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మండల కేంద్రమైన మోపిదేవిలో రూ. 1.10 కోట్ల వ్యయంతో నిర్మించిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన భవనాన్ని మంత్రి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మేనేజరు, స్ట్రాంగ్, రికార్డు గదులను వారు ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య 1915 వ సంవత్సరంలో రైతుల భాగస్వామ్యంతో కృష్ణ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ను ఏర్పాటు చేశారన్నారు. అలాగే వారి చొరవతో ఆంధ్ర బ్యాంకు, ఎల్ఐసి ఏర్పాటు కాబడ్డాయన్నారు. కేడీసీసీ బ్యాంకుకు కృష్ణా,

ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలో 57 శాఖలు కలిగి 531 సొసైటీలు అనుసంధానమై ఉన్నాయన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా కేడీసీసీ బ్యాంకు అన్ని విధాల అండగా ఉండి ఆదుకోవడంలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈ బ్యాంకు గొప్పగా సేవలు అందిస్తుందని, పంట రుణాలు, బంగారు రుణాలు, పిల్లల చదువుకు రుణాలు అందించడం తోపాటు ఏటీఎంలు కూడా ఏర్పాటు చేస్తుంద న్నారు. జాతీయ బ్యాంకుల తరహాలో కేడీసీసీ బ్యాంకు నడుస్తోందని, మంచిగా లాకర్లు, కౌంటర్లు ఏర్పాటు చేశారని మరింత మెరుగ్గా రైతులకు, వినియోగదారులకు సేవలు -మిగతా 2 లో ...

## మొదటిఫేజ్‌లో

# రీసర్వే పూర్తి

### రూరల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా ల్యాండ్ రిసోర్సెస్ సెక్రటరీ మనోజ్ జోషి

విశాలాంధ్ర-దుగ్గిరాల : రాష్ట్రంలో మొదటిపేజ్‌లో రీసర్వే చేపట్టి పూర్తి చేయడం చింతలపూడి గ్రామంలో అధికారులు పాటించిన పద్ధతులు, సర్వేకు వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానం, రికార్డులు, వస్తువులు తదితర వాటిని రూరల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా ల్యాండ్ రిసోర్సెస్ సెక్రటరీ మనోజ్ జోషి అడిగి తెలుసుకున్నారు. రైతులు వారి అనుభవాలను పంట భూమి రికార్డుల్లోకి పంట భూమి వ్యత్యాసాలను వివరించారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. తొలుత -మిగతా 2 లో ...

## 'ఎస్ఆర్ఆర్' కళాశాల స్థలాన్ని కాపాడండి

### డీఆర్వోకు పూర్వ విద్యార్థుల వినతి

4

## రేపు వల్లూరు గంగాధరరావు వర్ధంతి -5లో..

# వాల్మీకి జీవితం ఆదర్శం

– సీపీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): వాల్మీకి మహర్షి జీవితం అందరికి ఆదర్శంమని పోలీస్ కమిషనర్ ఎస్వీ. రాజశేఖర్ బాబు అన్నారు. గురువారం సీపీ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి, ఉన్నతమైన -మిగతా 2 లో ...

# 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజాదర్బాకు వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందిని ఆదేశించారు. ఆయా సమస్య లను సంబంధిత శాఖలకు పంపడం పరిష్కారం అయ్యేంత వరకు నిరంతరం పర్యవేక్షించా లని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ 43వ రోజు 'ప్రజాదర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ సమస్యలను ఏకరవు పెట్టారు. పరిశీలించిన మంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలిసి హత్య చేశారని, విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. కుటుంబానికి ఆధారమైన కుమారుడిని కోల్పోవడంతో అనారోగ్యానికి గురయ్యాయని, పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. అనారోగ్యంతో భర్త మరణించడంతో తన ఇద్దరి పిల్లల పోషణ భారంగా మారిందని, ఇల్లు మంజూరు చేయడంతో పాటు స్వయం ఉపాధి కల్పించి ఆదుకోవాలని నులకపేటకు చెందిన కొండ సుశీల కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# నిలిచిన చెత్తసేకరణ!

- మెయిన్‌రోడ్లు మాత్రం శుభ్రం
- 5 రోజులుగా నిలిచిన వాహనాలు
- రోగులతో కిక్కిరిస్తున్న ఆసుపత్రులు
- ప్రభలుతున్న అంటు వ్యాధులు
- పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర-గుడివాడ : పైన పటారం లోన లోటారం అనే చంద నంలా గుడివాడ మున్సిపల్ అధికారలు తీరు కనబడుతుంది. పట్టణం లోని ప్రదాన రహదారులను మాత్రం శుబ్రం చేస్తు వార్డులో మాత్రం ఎక్కడి చెత్త అక్కడే నిలిచిపోవడంతో పారిశుద్ధ్య కార్మికులకు పని లేకుండా పోయింది. వారితో పట్టణంలోని ప్రదాన రాహదారులను శుబ్రం చేయిస్తు అధికారులు మీని చెత్త సేకరణ వాహనలు నిలిచి పోయానే విషయం బయట పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత 5రోజులుగా గుడివాడలో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

## జాతీయ బ్యాంకుల తరహాలో కేడీసీసీ బ్యాంకు సేవలు

అందించి అభివృద్ధి చెందాలన్నారు. సహకార రంగానికి ఆర్థికంగా బలోపేతం చేయడంలో తన వంతు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఉత్తమ బ్యాంకు పురస్కారం కూడా అందుకుందన్నారు. ఈ బ్యాంకులో పెద్ద ఎత్తున 3,200 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయన్నారు ఇటీవలి కృష్ణ నది వరదల సందర్భంగా 20 లక్షల రూపాయలను బ్యాంకు యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయ నిధికి( సీఎంఆర్ఎఫ్) అందించింద న్నారు. ఈ సందర్భంగా మంత్రి, శాసనసభ్యులు, బ్యాంకు చైర్మన్ లకు బ్యాంకు సీఈవో జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి బ్యాంకు సీఈవో ఏ. శ్యామ్ మనోహర్, జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏజీఎం జి సూర్య ప్రకాష్ రావు, బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ సల్మా సుల్తానా, తహసీల్దారు శ్రీవిద్య, జడ్పిటిసి మెడబలిమి మల్లికార్జున రావు, ఎంపీపీ రావి దుర్గ వాణి,ఎంపీటీసీ కొమ్ము పవన్ కుమార్, సర్పంచ్ నందిగం మేరీ రాణి, పలువురు బ్యాంకు ఉద్యోగులు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## మొదటిఫేజ్‌లో రీసర్వే పూర్తి

గ్రామానికి వచ్చిన అధికారులకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పుష్ప గుచ్ఛా లను అందించి స్వాగతం పలికారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. తదుపరి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోగా కళాశాల చైర్మన్ చందు రామారావు విజయలక్ష్మి దంపతులు వచ్చిన అధికారులకు పుష్పగుచ్చాలను అందించారు. తదుపరి కళాశాలలో ఏర్పాటుచేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన రీసర్వే, ఫోటో ఎగ్జిబిషన్లను ఆయన తిలకించారు. గ్రామంలో జరిగిన రి సర్వే, రైతులు పొందిన లబ్ధి, రీసర్వే లోటుపాట్లు తదితర అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. రీసర్వేతో రైతులకు లబ్ధి చేకూరిందని కొత్త పాసుపుస్తకాలు, డాక్యుమెంట్లను పొందగలిగామని రైతులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవతేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, సర్వే ఏడి నాగశేఖర్, తాహసిల్దార్ ఐ.సునీత, ఎంపీడీవో ఏ. శ్రీనివాస రావు, గ్రామ సర్పంచ్ తాడిబోయిన రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మణికంఠ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన చెత్తసేకరణ!

ఇంటింటి చెత్త సేకరణ జరగపోవడంతో వార్డులోని ప్రజలు అంటు వ్యాధులు ప్రబలతాయనే బయంతో ఉన్నారు. గత 4రోజులు నుండి అలపీడన ప్రభంవల్ల వర్షాలు పడుతున్న సమయంలో చెత్త సేకరణ నిలిచిపోవడంతో ప్రజలు దుర్గంధం వ్యాప్తి చెంది రోగల బారిన పడతమనే బయంతో ఉన్నారు. గుడివాడ పట్టణంలో 36వార్డులో ఇంటింటి చెత్త సేకరించే 30 వాహనాలు ఉన్నాయి. అందులో పనిచేసే డ్రైవర్లుకు వాహనాల కంట్రక్టర్ జీతాలు అందించాలి. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాహనాల కంట్రక్టర్ డైవర్లుకు జీతాలు చెల్లించడం కుండ పనులు చేయించుకోవడంతో ఈ నెలలో వచ్చిన దసరా పండుగ అయిపోయిన తరువాత చెత్త సేకరించే వాహనాలను డైవర్లు పూర్తిగా నిలిపి వేశారు. దీని వల్ల పట్టనంలో ఇంటింటి చెత్త సేకరణ నిలిచిపోయింది. కనీసం తోపుడు బండ్లు మాదిరిగా ఉండే (పుష్ కార్ట్స్)లతో పారిశుద్ధ్య కార్మికులతో పనిచేయిస్తునట్లు అధికారులు చెబుతున్నప్ప టికి అవి పూర్తిస్థాయిలో విరిగిపోయి పనిచేయక పోవడంతో కైకాల కళ్యాణ మండపంలో ములన పడవేశారు. ప్రజలు ఇంటింటి చెత్త సేకరణ నిలిచిపోవడంతో వ్యాధుల బారీనా పడతమాని బయదోళనలో ఉన్న ప్రజలకు వెంటనే చెత్త సేకరణకు అధికారులు చర్యలు తీసుకోవలని కోరుతున్నారు.

## వాల్మీకి జీవితం ఆదర్శం

ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితోపాటు, డి.సి.పి.లు, ఏ.డి.సి.పి.లు, పోలీసు అధికారులు, సి.ఎస్.బి., సి.పి.ఓ. అధికారులు, సిబ్బంది పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

### మృతుల కుటుంబాలకు అనిల్ పరామర్శ

విశాలాంధ్ర–పెదపారుపూడి : మండలంలోని వానపాముల గ్రామ మాజీ సర్పంచ్ ఎలిసె దేవిడ్ రాజు తల్లి, అలాగే ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు జుజ్జువరపు వెంకటేశ్వరమ్మ మామయ్య లు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆ ఇరువురి కుటుంబ సభ్యులను ఆయా గృహాల లో గురువారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసీపీ మండల కన్వీనర్ గోల్ల సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర–విజయవాడ: నగరపాలకసంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించా లని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివ రావు డిమాండ్ చేశారు. 56వ డివిజన్, రాజరాజేశ్వరిపేట శానిటరీ కార్యాలయం వద్ద గురువారం జరిగిన కార్మిక మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయలన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన అన్ని రకాల అలవెన్సులు చెల్లించాలని, యూనిఫారంలు, చెప్పులు, సబ్బులు, ఆయిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించేంత వరకు యూనియన్ పోరాడుతుందని అన్నారు. 24వ తేదీ గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించనున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర మహాసభను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర నాయకులు బుద్దె రాజా, మున్సిపల్ ఎంప్లాయిస్ నాయకులు జెక్కి జేమ్స్ తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### చండీ హోమంలో మంత్రి రవీంద్ర

విశాలాంధ్ర–గుడ్లవల్లేరు: జిల్లాలోనే ఎంతో ప్రఖ్యాతిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానము నందు ప్రతీ పౌర్ణమికి జరుగు చండీ హోమంలో భాగంగా ఈ రోజు ఆశ్వీజ మాస పౌర్ణమి సందర్భముగా శ్రీ అమ్మవారి దేవస్థానంలో చండీ హోమం జరిగినదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఈ రోజు శ్రీ అమ్మవారి దర్శనార్థం రాష్ట్ర గనులు, ఎక్సైజ్ మరియు భూగర్భ వనరుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించికొనియున్నారని ఆలయ ఈఓ కొండలరావు తెలిపారు.

### బీసీ కులాల రక్షణ చట్టం హర్షం

విశాలాంధ్ర–విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల ప్రజలు గౌరవ ప్రదమైన జీవనం కోసం తొలిసారిగా బిసి రక్షణ చట్టం రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజయవాడ నగర బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు పి.వి.ఎల్.ఎన్. రాజు, నగర మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసిలు నగర బిసి ఐక్యవేదిక తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పి.వి.ఎల్.ఎన్. రాజు మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు మీ కోసం బస్సుయాత్రలో సి.ఎం. చంద్రబాబు యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి నారాలోకేష్ ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్లో భాగంగా వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన మూడు నెలలో బిసి రక్షణ చట్టాన్ని అమలులోకి తీసుకురావడం ముదావహం అన్నారు. నగర మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి మాట్లాడుతూ ఈ రోజు వరకు బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల వారికే అమలు చేస్తున్న ఈ చట్టాన్ని రాష్ట్రంలో తొలిసారిగా అమలు చేయడానికి నిర్ణయించి, బి.సి. ఎట్రాసిటీ కేసుల విచారణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం తీసుకున్న బిసి సామాజిక మంత్రుల కమిటీకి పేరుపేరున అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

### గ్రీనరి అభివృద్ధి చేయండి : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర–గన్నవరం : విజయవాడ రూరల్ రామవరప్పాడు నుండి గన్నవరం ఎయిర్ పోర్టు వరకు అలానే ఎయిర్ పోర్ట్ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల వద్ద చేయాల్సిన బ్యూటిఫికేషన్ పనులపై అధికారులతో సమావేశం నిర్వహించిన రెండు రోజుల్లోనే ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ జీఎం దయాకర్ బాబు , ఆంధ్ర ప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ప్రిన్సిపల్ ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ సత్యనారాయణ తీసుకుంటున్న గ్రీన్ ఆర్కిటెక్ పనులను గురువారం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ను విజయవాడ లోని ఆయన కార్యాలయంలో వివరించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి 15 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్‌పోర్ట్ కారిడార్ డెవలప్‌మెంట్ & మెయింటెనెన్స్ కోసం కోఆర్డినేషన్ కమిటీ చేసి వైస్ పర్సన్ గా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును ఎన్నుకున్నారు.

## మద్యం షాపులను గుడి, బడి, ఆసుపత్రుల వద్ద ఏర్పాటు చేయొద్దు

విశాలాంధ్ర–జగ్గయ్యపేట : ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులను ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్, ప్రోహిబిషన్ అధికారు లకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం షాపులను గుడి, బడికి, హాస్పిటల్స్, ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని వారు తెలిపారు. నియోజకవర్గంలో మద్యం షాపులను ఏర్పాటు చేసిన మద్యం త్రాగడానికి సిట్టింగ్ ఏర్పాటు చేయవద్దని ఆయన అధికారులకు తెలిపారు. నిబంధనలను అమలు చేయకపోతే ప్రజాపక్షాన సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ బి గురవయ్య మాట్లాడుతూ మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుపేలాగా చర్యలు తీసుకుంటామని అన్నారు. దీనిని ఎవరు వ్యతిరేకించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, మెటికల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గుడివాడ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర–గుడివాడ : గుడివాడ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి సత్యప్రసాద్‌కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విన్నతి పత్రాన్ని అందజేశారు. గురువారం నియోజవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రికి విన్నతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన గుడివాడ అభివృద్ధికి మంత్రివర్గమంతా ప్రాధాన్యతనిస్తుందన్నారు. అనంతరం మంత్రి సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఫోన్లో మాట్లాడి గుడివాడలో అత్యాధునిక ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రతిపాదనలు పంపితే వెంటనే అనుమతి ఇస్తాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

### పల్లె పండుగ సభలో కాగిత

విశాలాంధ్ర–గూడూరు : గూడూరులో పల్లె పండుగ కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొని సిమెంట్ రోడ్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రజాపాలన చూస్తున్నారన్నారు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర–పెదపారుపూడి : పల్లెలను పట్టణాలతో ధీటుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గురువారం అన్నారు. మండలంలోని వానపాముల, కొర్నిపాడు, వెంట్రప్రగడ, మోపర్రు, సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, తహసిల్దార్ వై రంగారావు, ఈవోపీఆర్డి వంగ శ్రీనివాస్, పి ఆర్ ఏ ఈ రామ్మోహన్ రావు, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉజ్జనేని అనిల్ కుమార్, నాయకులు జూపల్లి రాజేష్, కాగిత లక్ష్మీనారాయణ, దూళ్ల జమ్మి బాబు, కూచిపూడి సుబ్బయ్య, పాతూరి రమేష్, చిలక ఆంజనేయులు, పాల్గొన్నారు.

## అప్పారావు జీవితం స్ఫూర్తిదాయకం



విశాలాంధ్ర–విజయవాడ: సమాజ సేవా పరమావధిగా తన జీవితాన్ని అంకితం చేసిన సేవాతత్పరుడు మన్నేపల్లి అప్పారావు జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ అన్నారు. మన్నేపల్లి అప్పారావు సేవా జీవితాన్ని క్రోడీకరించి ప్రచురించిన అ 'సామాన్యుడు' పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక ఐలాపురం హోటల్‌లో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ సమాజం పట్ల అప్పారావుకి ఉన్న బాధ్యత, పేదవారికి సేవ చేయాలనే తపన ఆయన్ను ముందుకి నడిపిస్తుందన్నారు. స్వగ్రామంలో తనకున్న స్థలాన్ని పంచాయితీ రాసిచ్చేసిన ఉదాత్తుడు అన్నారు. తొలుత అ 'సామాన్యుడు' పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని అప్పారావు సతీమణి సీతారామకి అందజేశారు. సభాధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన్నేపల్లి మనసులో ఎన్నో ఉదాత్తమైన ఆలోచనలు, ఉద్వేగభరిత భావాలు అతన్ని ప్రేరేపిస్తున్నాయని చెప్పారు. నేషనల్ చైల్డ్‌లేబర్ ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ పమిడిముక్కల సుధాకర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల పేరిట నిధులు సమకూర్చుకున్న తర్వాతే సేవా కార్యక్రమాలు నిర్వహించే నేటి రోజుల్లో ఎలాంటి నిధులు గురించి ఆలోచన చేయకుండా తనవంతు చేయూతను అందించేలాగే అరుదైన వ్యక్తిత్వం అప్పారావుది అన్నారు. ఈ సందర్భంగా అప్పారావు దంపతులతో పాటు ఆయన తల్లిదండ్రులను టీడీ జనార్ధన్, ఇతర అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య, సామాజిక సేవకులు మన్నే పల్లి అప్పారావు, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మద్యం పట్టివేత

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు** : అనిగండ్లపాడు గ్రామ చివారు ప్రాంతం, శివపురంరోడ్‌లో తెలంగాణ మద్యం పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా మడిపల్లి నుంచి ఎన్టీఆర్ జిల్లా అనిగండ్లపాడుకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 100 ఓల్డ్ అడ్మిరల్ -180 ఎం ఎల్ బాటిల్స్, ఎంసీ డవల్స్ -180 ఎంఎల్ - 10 సీసాలు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ ఐ. అర్జున్ తెలిపారు.

## గుండె పోటుతో టీడీపీ నాయకుడు నరసింహారావు మృతి

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు** : స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు బిక్కి.నరసింహారావు (53) గురువారం గుండె పోటు తో మృతి చెందారు. ఈయనకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. నరసింహారావు మరణ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

## రైల్‌ఢీకొని ఒకరి మృతి

**విశాలాంధ్ర-గుడివాడ** : గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పులూరు రైల్వే స్టేషన్ - నిడమనూరు రైల్వే స్టేషన్ మధ్యలో సుమారు 40 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి గుర్తుతెలియని రైలు ఢీ కోని మృతి చెందినట్లు రైల్వే ఎస్.ఐ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని కుడి చేతికి స్టీల్ కడియం, ఎరుపు రంగు తాడు ఉన్నట్లు, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి, గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నట్లు తెలిపారు. ఎవరికైనా మృతుని సమాచారం తెలిసిన ఎడల గుడివాడ రైల్వే ఎస్సై సెల్ నెంబర్ 9440627570 తెలపాలన్నారు.

## జిల్లాస్థాయి చెస్ పోటీలకు విద్యార్థినలు ఎంపిక

**విశాలాంధ్ర-కూచిపూడి** : కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వహణలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలోవామర్రు నియోజకవర్గస్థాయిలో తోట్లవల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం నిర్వహించిన “చెస్”సెలక్షన్స్ లో మొవ్వ మండలం పెద ముత్తేవి ఎస్ ఎల్ ఎస్ వి వి ఎస్ ఓరియంటల్ హై స్కూల్ విద్యార్థినులు ఇద్దరు జిల్లా స్థాయి పోటీలకుఎంపికైనారు. అండర్ 14లో బాలికల విభాగంలో ఎంపికైన పూలపల్లిహెలినామణిమంజరి, ఆత్మకూరి సౌభాగ్య రాజ్యలక్ష్మి లు త్వరలో జరిగే జిల్లా పోటీలకు హాజరవుతారని మొవ్వ మండల సమన్వయకర్త కూనపరెడ్డి కృష్ణమోహన్ చందు తెలిపారు.

## వరద బాధితులకు బియ్యం దుప్పట్లు పంపిణీ

**విశాలాంధ్ర-కంచికచర్ల** : మండల పరిధిలోని ఏటి పట్టు గ్రామం కొత్తపేట లో తుఫాను ప్రభావం తో వరద బారిన పడిన ప్రజలకు డాక్టర్ మణి ఆనంద్ వారి సౌజన్యంతో నందిగామ క్రీస్తు సంఘం పాస్టర్ పగిడిపల్లి దేవసహాయం ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామాలో భారీగా దెబ్బతిన్న క్రీస్తు సంఘం సభ్యులకు ఒకకుటుంబానికి 10 కేజీల బియ్యం దుప్పటి కిట్టుగా తయారుచేసి అందజేశారు.

## గ్రామాల్లోని సమస్యలన్నీ పరిష్కరిస్తాం

**విశాలాంధ్ర-పమిడిముక్కల:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి గ్రామాల్లోని ఒక్కొక్క సమస్యని పరిష్కరించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు.గురువారం గోపువానిపాలెం లో సిసి రోడ్లు శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంద రోజులు పాలనలో ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పల్లెలు అభివృద్ధి చెందాలని పల్లె పండుగ, గ్రామసభలు నిర్వహించి తద్వారా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రాజేంద్ర ప్రసాద్ మర్రివాడ సర్పంచ్ ఫ్రాన్సిస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## 25 సీసీ కెమేరాలు, కంట్రోల్ రూం

**విశాలాంధ్ర- కంకిపాడు** : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమేరాల కంట్రోల్ రూమ్‌ను గురువారం కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు ప్రారంభించారు. 25 సీసీలు దాతల సాయంతో ఏర్పాటు చేసి, వాటి కంట్రోల్ రూమ్‌ను పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేశారు. క్లాసిక్ పార్కింగ్ టైల్స్ ఈడుపుగల్లు, బాలాజీ ఆగ్రో ఆయిల్ లిమిటెడ్, ఎంఎస్ బీఆర్‌కే స్పిరిట్స్, కిరాణా అసోసియేషన్ కంకిపాడు, ఐటీసీ కోలవెన్ను, వేర్‌హౌస్ పునాదిపాడు, కే రాజేష్ గొడవర్రు, ముప్పా రాజా ఉపులూరు ఏర్పాటుకు సహకరించారు. దాతలను పోలీస్ అధికారులు ఘనంగా సన్మానించారు. డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు, సీఐ మురళీకృష్ణ, స్థానిక ఎస్సై సందీప్, అధనపు ఎస్సై తాతాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వన్ ట్రాఫిక్ పోలీసులు డ్రోన్ కెమేరాలతో ట్రాఫిక్ రద్దీ గుర్తింపు

**విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్)** : విజయవాడ సిటీ లో రాను రాను పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రణ చేయడానికి నగర ట్రాఫిక్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వైపు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం వన్ ట్రాఫిక్ పోలీసులు డ్రోన్ కెమెరాను ప్రయోగాత్మకంగా ట్రాఫిక్ రద్దీని గుర్తించే చర్యలు చేపట్టారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి పర్యవేక్షణలో ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు వన్ ట్రాఫిక్ ఏసిపి పి రామచంద్రరావు ఆధ్వర్యంలో విజయవాడ వన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రకాశం బ్యారేజీ, మరియు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా ద్వారా ఎక్కడెక్కడ ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్నది , తక్కువ గా ఉన్నదో డ్రోన్ కెమెరా ద్వారా వన్ ట్రాఫిక్ సి ఐ ఏ ఉమామహేశ్వరరావు తన సిబ్బందితో పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం తగు చర్యలు చేపట్టడానికి వీలుగా సదరు డ్రోన్ కెమెరా టెక్నాలజీని వినియోగించారు.ఈ కార్యక్రమంలో కమాండ్ కంట్రోల్ డ్రోన్ కెమెరా ఆపరేటర్ కానిస్టేబుల్ మహేంద్ర, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు** : తిరుపతమ్మఅమ్మ వారి ఆలయంలో గురువారం హుండీల లెక్కించారు. హుండీ లెక్కింపు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ విజయవాడ వారి డిప్యూటీ చేయబడిన నందిగామ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో నిర్వహించారు. లెక్కింపు ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ జంగాల. శ్రీనివాస్ మరియు పాలక మండల సభ్యులు ఆలయ సిబ్బంది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెనుగంచిప్రోలు శాఖ, హోంగార్డులు సేవా సమితి వారు గ్రామ పెద్దల సమక్షంలో హుండి లెక్కించారు. వంద రోజులు గాను హుండీల ఆదాయం రూ.93,87,526,00 తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదానం హుండీలో రూ.9,97,490,00, మొత్తం రూ.1,03,85,016,00 వచ్చాయి. విదేశీ నగదు 20 డార్లర్లు, విశ్రయ బంగారు 065 గ్రాములు, మిశ్రయ వెండి 1.500 గ్రాములు వచ్చినట్లు ఈవో, డిప్యూటీ కమిషనర్ బి.హెచ్ వి ఎన్ ఎస్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జంగాలశ్రీనివాస్. పాలకమండల సభ్యులు మరియు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగలో ఎమ్మెల్యే రాము

**విశాలాంధ్ర-గుడ్లవల్లేరు:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నూరు శాతం పరిష్కరించడమే లక్ష్యంగా నిరంతరం కష్టపడుతున్నామని గుడివాడ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము అన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని చిన్న గొన్నూరు, పురిటిపాడు, కట్టవానిచెరువు, శేరి దగ్గుమిల్లి, కూరాడ గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ సభల్లో రాము మాట్లాడుతూ ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారని అన్నారు. ప్రజలకు తానెప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపి, జనసేన కూటమి నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్లు ఢీ-ముగ్గురికి గాయాలు

**విశాలాంధ్ర-కంచికచర్ల:** కంచికచర్ల గ్రామంలో చెరువు కట్ట ఫ్లయి ఓవర్ దగ్గర హైదరాబాద్ వైపు వెళ్లుచున్న కారు సర్వీస్ రోడ్డు నుండి వచ్చిన కారును వెనుక నుండి ఢీకొనగా కారు బోల్టా పడి అందులో ఉన్న ముగ్గురి కి గాయాలు అయినవి వారిని విజయవాడ ఆంధ్ర ఆసుపత్రి కి తరలించారు. సర్వీస్ రోడ్ లో వస్తున్న వాహనాలు అండర్పాస్ నో వచ్చే వాహనాలకు దగ్గరికి వెళ్లే వరకు కనిపించక పోవడంతో ఇటీవల ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై అధికారులు స్పందించి తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**విశాలాంధ్ర-గన్నవరం** : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం శుక్రవారం గన్నవరం సెక్షన్ పరిధిలో.. 33/11కేవీ గన్నవరం సబ్ స్టేషన్, 33/11 కె.వి కేసరపల్లి సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

**పేరు మార్చబడినది**

**గుళ్ళ మరియమ్మ** (పాత పేరు) D/o. గుళ్ళ వెంకటేశ్వరరావు, అడ్రస్: #53-4/1-8, సున్నపుబట్టీల సెంటర్ సొసైటీ క్వారీ, విజయవాడ-08, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

నా పేరును **గుళ్ళ అనూష** (కొత్త పేరు) గా మార్చుకొనుటకు అర్హత పొంది ఉన్నాను. ఇకపై నా పేరును **గుళ్ళ అనూష** (కొత్త పేరు)గా మార్చడమైనది.

**UCO BANK** (భారత ప్రభుత్వరంగ సంస్థ)

వన్ టౌన్ బ్రాంచి, డి.నెం.11-25-37, 1వ అంతస్థు, పిబి నెం.176, వెంకటసత్యసాయి కాంప్లెక్స్, విన్నకోటవారి చౌక్, కె.టి. రోడ్, విజయవాడ-520001. ఫోన్ :0866-2568941.

**బంగారు నగల వేలము బహిరంగ నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారునగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను నిర్ణీత గడువులో చెల్లించి ఆభరణములను విడిపించుకొనలేదు. ఋణము చెల్లించవలసిన కాలము తీరినందున సదరు దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత(ల) ఖాతాలలో తనఖావుంచబడిన బంగారునగలు డి.06-11-2024, బుధవారం ఉదయం గం॥ 11-30 ని॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ/ ఆన్‌లైన్/ ప్రైవేట్ వేలము ద్వారా విక్రయం జరుగును. నియమనిబంధనలు : 1) ఆసక్తిగల కొనుగోలుదారులు ఈ దిగువ పేర్కొనబడిన ధరావత్తు సొమ్ములను డి.05-11-2024న సాయంత్రం 4.00 గం॥లకు ముందు చెల్లించవలెను, 2) ఏ కారణము తెలుపకనే వేలమును ఏ బిడ్ నైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకునకు అధికారము కలదు, 3) బ్యాంకునకు వేలం విధానాన్ని/ టెండర్‌ను, సఫలీకృత బిడ్డర్‌ను ప్రకటించుటకు ముందు, ఎప్పుడైనను రద్దుచేయుటకు హక్కు / స్వేచ్ఛ కలదు, 4) ఒకవేళ వేలము అదే రోజున పూర్తి కానియెడల, సదరు వేలమును మరుసటి రోజులలో సదరు అదే నియమనిబంధనలతో నిర్వహించబడును, 5) ఒక వేళ ఖాతాదారుడు మరణించినచో వేలమును సంబంధించిన అన్ని షరతులు నామినీ/ చట్టబద్ధ వారసులకు వర్తించును. ఋణగ్రహీతలు అసలుతో నేటి వరకు వర్తించు వడ్డీ మరియు ఇతర ఖర్చులు వేలమునకు ముందు చెల్లించవలెనని గమనించగలరు. అట్లు విఫలమైనచో తనఖావుంచబడిన బంగారు నగలను విక్రయించబడును మరియు ఏమైనా బకాయి మిగిలి ఉంటే వడ్డీ మరియు ఇతర ఖర్చులతో చట్టరీత్యా వసూలు చేయబడును. ఏవిధమైన విచారణలు మరియు నియమనిబంధనలకు బ్యాంక్ శాఖను సంప్రదించవచ్చును.

| ఖాతాదారుని పేరు మరియు అడ్రస్సు | లోన్ అకౌంట్ నెంబరు | మొత్తం గ్రాములలో | ధరావత్తు సొమ్ము రూ. |
|---|---|---|---|
| శ్రీ పులిపాటి వెంకటేశ్వరరావు,డి.నెం.4-7-75బి, చిట్టి నగర్, కె.టి.రోడ్, విజయవాడ-520001 | 09460610049310 | 102 | 10,000/- |

స్థలము : విజయవాడ, తేది : 17-10-2024 సం/- బ్రాంచ్ మేనేజర్, యూకో బ్యాంక్, వన్ టౌన్ బ్రాంచి, విజయవాడ.

**మండల పరిషత్ కార్యాలయము - చందర్లపాడు**

ఆర్.సి.నెం.1/జిఎ/2024-25 తేది : 17-10-2024

**వేలం నోటీసు**

యన్.టి.ఆర్ జిల్లా **చందర్లపాడు** మండల పరిధిలోని **పోక్కునూరు ఫెర్రీ నుండి గుంటూరు జిల్లా అచ్చంపేట మండలము కోగంటివారి పాలెం వరకు 2024-2025 సం.లకు (డి.01-10-2024 నుండి డి.31-09-2025)వరకు (అనగా 12 నెలలకు)** కాలమునకు కృష్ణానదిపై పడవ/బల్లకట్టు త్రిప్పి సుంకం వసూలు చేయుటకు **డి.16-10-2024వ**, నిర్వహించవలసిన వేలం అనివార్య కారణముల వలన **డి.26-10-2024వ, తేదీ అనగా శనివారము బహిరంగ వేలం ఉదయం 11.00 గంటలకు** మండలపరిషత్ కార్యాలయము, చందర్లపాడు నందు నిర్వహించబడును ఈ క్రింది తెలిపిన షరతులకు లోబడి వేలం నిర్వహించుటకుగాను ముందుగా ధరావత్తు **రూ.92,500/-** డిమాండు డ్రాఫ్టును ముఖ్య కార్యనిర్వహణాధికారి, కృష్ణా, మచిలీపట్నం వారి పేరున చెల్లించి వేలంలో పాల్గొనవలెను, **ఆప్‌సెట్ విలువ రూ.9,25,000/లు** ఇతర వివరములు/షరతులకు చందర్లపాడు మండల ప్రజా పరిషత్, కార్యాలయపు పని వేళలయందు సంప్రదించి తెలుసుకోసగలరు.

**యస్.వి. నాంచారయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, చందర్లపాడు**

HINDUJA HOUSING FINANCE

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. బ్రాంచ్ చిరునామా: డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్‌కాలనీ, మెయిన్‌రోడ్డు, ఎస్‌బీఐ బ్యాంక్‌ఎదుట, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చుట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

| వ.సం. | రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం./రుణం మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పీఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1.శ్రీ మధు ఒంటిపులి...రుణగ్రహీత, 2. శ్రీమతి వెంకమ్మ ఒంటిపులి, సహ-రుణగ్రహీత, ఆర్/ఓ. డి.నం: 1/39, ఏపి-521185, ఐతవరం, నందిగామ, అర్బన్, నందిగామ, ఆంధ్రప్రదేశ్, ఇండియా-521185 రుణఖాతా సంఖ్య: AP/VWD/BENZ/A000000754 | 05.09.2024 | 15.10.2024 & తేదీ :11.10.2024 నాటికి వడ్డీతో పాటు రూ.7,69,712/- (ఏడు లక్షల అరవై తొమ్మిదివేల ఏడువందల పన్నెండు రూపాయలు మాత్రమే) |
| | ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ మండలం, ఐతవరం గ్రామ పంచాయతీ ఏరియా, ఐతవరం గ్రామం, ఆర్.ఎస్.నం.97/2లో ఆర్‌సిసి డాబా ఇంటితోపాటు 257 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. హద్దులు : తూర్పు : వేముల సాంబయ్య ఆస్తి, దక్షిణం: సిమెంటు రోడ్డు, పడమర: సిమెంటు రోడ్డు, ఉత్తరం: ఓర్సు శ్రీను ఆస్తి. | | |

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 18.10.2024, ప్రదేశము : విజయవాడ సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# 'ఎస్ఆర్ఆర్' కళాశాల స్థలాన్ని కాపాడండి

### డీఆర్వోకు కళాశాల పూర్వ విద్యార్థుల వినతి

**విశాలాంధ్ర-విజయవాడ:** విజయవాడలోని ప్రభుత్వ కళాశాల ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలకు చెందిన స్థానిక బీఆర్టీఎస్ రోడ్డు గులాబీతోట ఉన్న స్థలాన్ని కాపాడాలని ఎన్టీఆర్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావుకి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఈ స్థల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు దోనేపూడి శంకర్, దోనేపూడి కాశీనాథ్, సంఘం అధ్యక్షుడు లంకా జానయ్య, కార్యదర్శి చిరుగుపాటి యుగంధర్, ఉపాధ్యక్షుడు ఆళ్ల వేణుగోపాల్, వెలగా జోషి తదితరులు మాట్లాడుతూ ఆక్రమణ దారులు ప్రభుత్వ స్థలాన్ని తమదని చెప్పుకోవటం "దొంగే దొంగ" అని అరిచినట్లుగా ఉందన్నారు. తక్షణమే కళాశాల యాజమాన్యం, ప్రభుత్వ యంత్రాంగం, పూర్వ విద్యార్థులు చేసే న్యాయమైన పోరాటానికి అండగా నిలబడాలని కోరారు. విజయవాడ నగర ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, కళాశాల ప్రస్తుత విద్యార్థులు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. త్వరలోనే విద్యాశాఖ మంత్రిని, ముఖ్యమంత్రిని కలిసి ఆపరేషన్ ఎస్ఆర్ఆర్ నిర్వహించి కళాశాల స్థలం 6 ఎకరాల 53 సెంట్ల కాపాడాలని కోరతామని తెలిపారు.

## శాంతమ్మకు సీపీఐ నాయకుల పరామర్శ

**విశాలాంధ్ర-తిరువూరు :** సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య తల్లి శాంతమ్మను గురువారం సీపీఐ నాయకులు పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం ఇంటిదగ్గర నడుస్తూ కాలుజారి పడి తొంటే ఎముక విరిగి తిరువూరులోని వైష్ణవి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. సీపీఐ ఉమ్మడి కృష్ణాజిల్లా పూర్వ కార్యదర్శి, సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య, ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు నియోజకవర్గ పార్టీ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్కే సుభాని తదితరులు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా పసుపులేటి వెంకయ్య మాట్లాడుతూ పెద్దవరం గ్రామానికి చెందిన తూము శాంతమ్మ ఆదర్శ కమ్యూనిస్టు, ఆదర్శ గృహిణిగా పార్టీపై నిర్బంధపు దినాలలో అటు తెలంగాణ, ఇటు ఆంధ్ర ప్రాంతాల సీపీఐ నాయకులు అనేకమంది వీరి ఇంట ఆశ్రయం పొందారు అన్నారు. గ్రామంలో జరిగిన దీర్ఘకాలం సాగిన భూ పోరాటంలో మహిళలను సమీకరించి ఆ భూపోరాటానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. కుటుంబ నేపథ్యం చిన్నపాటి రైతు కుటుంబంలో జన్మించిన పేద ప్రజలకు ఎంతో కొంత మేలు చేయాలని తపించేవారని అన్నారు. తన కుటుంబాన్నంతా కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేశారు. పూర్వపు జిల్లా పార్టీ కార్యదర్శి పసుపులేటి వెంకయ్యకు వీరి గ్రామంతో వారి కుటుంబముతో ఆత్మీయ సంబంధాలు కొనసాగాయి. పెద్ద కుమారుడు తూము కృష్ణయ్య సీపీఐ ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులుగా కొనసాగుతున్నారని అన్నారు.

## మొవ్వలో వాల్మీకి జయంతి

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి ప్రసంగిస్తూ బోయవాడు (కిరాతకుడు) పరివర్తన చెంది మహర్షి అయిన వైనాన్ని పేర్కొంటూ ప్రతి ఒక్కరు వాల్మీకిమహర్షినిఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వాల్మీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులుజగదంబికతోపాటు అధ్యాపకులు డాక్టర్ వసుధ, డాక్టర్ మల్లీశ్వరమ్మ, డాక్టర్ ఆనంద్, రాజసులోచన, దీవెనమ్మ, ఫిజికల్ డైరెక్టర్ మణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలలో ఎంపీడీవో జే.విమాదేవి, ఏవో ఎన్.శ్రీనివాసరావు, ఎస్ ఎ చందా శ్రీనివాసరాజు, జె ఏ చింతా రామ్మూర్తి, కార్యాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది పాల్గొన్నారు, తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలలో తాసిల్దార్ కే మస్తాన్, ది సర్వే డీ.టీ జగన్మోహనరావు, ఆర్ఐ ఏ విజయదుర్గ, మండల సర్వేయర్ ఏ కిషోర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం : కొలకపూడి

**విశాలాంధ్ర-ఎ.కొండూరు :** పల్లె పండుగ పంచాయతీల వారోత్సవాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎ.కొండూరు మండలంలోని 11 గ్రామపంచాయతీలలో 20 పనులకు రూ.5 కోట్లతో పదివేల 347 మీటర్లగాను గురువారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించి సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 19న మండలంలోని 10 గ్రామాలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాసం మునియ్య,జనసేన పార్టీ తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, వనపర్ల డేవిడ్ రాజు, భీమాల నాగేశ్వరరావు, ఏలియా బాబు,బి.గోపిరాజు,బెజవాడ శంకర్, అన్న వెంకట రవికుమార్, మోర్ల తిరుపతిరావు,జంగా కిషోర్, జంగా స్టాలిన్, మేకల రామారావు, ఆదం షరీఫ్, ఎన్.రామకృష్ణ, షేక్ కరిముల్లా,మొక్కలకత్తి ఆనందరావు, వంటేరు రామారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తుపాన్ బాధితుడికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-ఎ.కొండూరు :** మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన చేకు సత్యం గృహం (రేకుల షెడ్డు) ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తుపానుతో వరద ముంపుకు గురై పూర్తిగా దెబ్బతినడంతో రేకుల షెడ్డు కూలిపోయింది. బాధితుడు సత్యం కు గురువారం జనసేన పార్టీ నాయకుడు ముదిగళ్ళ సాయి కృష్ణ తన సొంత నిధులు రూ.10వేలను ఆర్థిక సాయం గా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు విస్సన్నపేట కుమార్ విద్యాసంస్థల చైర్మన్ అప్పికట్ల కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రావులకోటి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి.

**విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు :** పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయం లో ఎం పిపి. మార్కాపూడి. గాంధి అధ్యక్షతన వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ఎంపీపీ మార్కాపూడి. గాంధి, ఎంపిడిఓ శ్రీను, ఏ ఓ. సిద్ధారెడ్డి, మండలపరిషత్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలువేసి జయంతి ఘనంగా నిర్వహించారు.

### మామిడి సత్యనారాయణపై ఫిర్యాదు

**విశాలాంధ్ర-పెడన:** పెడన పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్ గా మరియు తన సతీమణి మున్సిపల్ చైర్పర్సన్ గా ఎంతో మర్యాదలు పరువు ప్రతిష్టలు సంపాదించుకున్న తనపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ వార్తాపత్రికలలో అసత్య వార్తలకు కారణమైన మామిడి సత్యనారాయణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కటకం. బాబు దుర్గ వెంకట వరప్రసాద్ మామిడి సత్యనారాయణ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తన అనుచరులతో మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ ను కోరారు. ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన కటకం వెనుక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి సత్యనారాయణ( చిన్న ), ప్రముఖ వ్యాపారవేత్త తమ్మన సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కాజా, వైసిపి నాయకులు కోమట్ల అనిల్ కుమార్, రౌతుల అన్నవరం, వన్నం రామారావు, హనీఫ్ ఖాన్, మామిడి నరసింహారావు, తదితరులు ఉన్నారు.

### ఇళ్ల మధ్య మద్యం షాపు తొలగించాలి

**విశాలాంధ్ర - గుడివాడ :** నివాసాల మధ్య వైన్ షాప్ పెట్టడం దారుణమని వెంటనే మద్యం షాపును తొలగించాలని మహిళాలు నిరసన తెలిపారు. గురువారం స్థానిక గుడివాడ - విజయవాడ రోడ్డులోని బేతవోలులోని వాటర్ ట్యాంక్ వద్ద గృహల మధ్యలో ఏర్పాటు చేసిన వైన్స్ షాపును వెంటనే తొలగించాలని స్థానిక మహిళాలు నిరసన తెలిపారు. గుడివాడ విజయవాడ ప్రధాన రహదారిలో సుమారు కిలోమీటర్ దూరం ట్రాఫిక్ స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

### పరిషత్ కార్యాలయంలో...

**విశాలాంధ్ర-నందిగామ:** నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతిని గురువారం నిర్వహించారు. ఎంపీడీవో పి శ్రీనివాసరావు, ఎంపీపీ ఆకుల హనుమంతరావు వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు,ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెలకు పండుగ కళ .. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

**విశాలాంధ్ర-మోపిదేవి :** వైసీపీ పరిపాలనలో హీనస్థితికి చేరిన పల్లెలకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పండుగ కళ వచ్చిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం మోపిదేవి మండలంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు పురస్కరించుకొని మోపిదేవి మండలంలో రూ.ఐదు కోట్ల 63 లక్షల 20 వేలతో 8,899 మీటర్ల పొడవైన 86 సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ శ్రీకారం చుట్టారు. మోపిదేవిలో రూ.కోటి 19లక్షలతో పన్నెండు సీసీ రోడ్లు, పెద్దప్రోలు గ్రామంలో రూ.35.10లక్షలతో పన్నెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దప్రోలు సభలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు కూడా వెనక్కి తీసుకుందని, కరెంట్ బిల్లులు కూడా చెల్లించకుండా పంచాయతీలను అప్పల పాలు చేసిందని తెలిపారు. యువనాయకులు మండలి వెంకట్రామ్, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, ఎంపీడీఓ జే.స్వర్ణభారతి, సర్పంచులు పొలిమెట్ల ఏసుబాబు, నందిగం మేరీరాణి, దిడ్ల జానకీ రాంబాబు, ఎంపీటీసీలు కొమ్ము పవన్, మద్దాల శ్రావణి, కో-ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, ప్రముఖ న్యాయవాది ఆకుల వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ మద్దిపట్ల జగన్మోహనరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు నాదెళ్ల శరత్చంద్రబాబు, జనసేన గ్రామ అధ్యక్షులు బాచు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**విశాలాంధ్ర-కంచికచర్ల:** స్థానిక శాఖా గ్రంధాలయంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి గురువారం నిర్వహించారు. గ్రంధాలయాధికారి అల్లూరు రామచంద్రుడు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు కట్ట బాలస్వామి,కుక్కమల్ల బాబూరావు, షేక్ బాజీ ,బ్రహ్మం,సీతారాములు, సత్యం తదితరులు పాఠకులు వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## 19న వల్లూరి వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : సీపీఐ రాష్ట్ర నాయకులు, ప్రజల మనిషి, రైతు బాంధవుడు, కార్మిక ఉద్యమ నేత అమరజీవి కామ్రేడ్ వల్లూరు గంగాధరరావు 18వ వర్ధంతి సభ పెదకాకానిలోని శంకర నేత్రాలయం వద్ద గల వారి స్తూపం వద్ద ఉదయం 10 గంటలకు జరుగుతుందని సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, గుంటూరు నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. గంగాధరరావు కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విరాళాలు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లి లోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. కోనసీమ జిల్లా రాయవరానికి చెందిన సాయితేజ విద్యానికేతన్ యాజమాన్యం రూ.4,25,000 విరాళం అందజేశారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలకు చెందిన వన్ సేవా ట్రస్ట్ (డీఎస్‌టీ) ప్రతినిధులు రూ.2,50,000 విరాళం అందజేశారు. దుగ్గిరాలకు చెందిన జె.కుసుమ కుమారి రూ.50 వేల విరాళం అందజేశారు. విశాఖపట్నంకు చెందిన దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాశరావు రూ.2,06,782 విరాళం అందజేశారు. పులివెందులకు చెందిన అంగడి నాగేంద్ర రూ.66,116 విరాళం అందజేశారు. ఏ.నారాయణరెడ్డి రూ.10వేల విరాళం అందజేశారు.

## జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా ప్రావీణ్యం సాధించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం వేదికగా ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు మానసిక ఎదుగు దలతో పాటు శారీరకంగా ఎదిగేందుకు క్రీడలు దోహదపడతాయని అన్నారు. త్వరలోనే బిఆర్ స్టేడియంను రాష్ట్రంలోనే ఒక అత్యున్నత అంతర్జా తీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఇప్పటికే జిమ్నాస్టిక్స్ పరికరాల కోసం రూ. 35 లక్షలను కేటాయించినట్లు తెలిపారు. క్రీడలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గతంలో ఉండే రూ.2వేల ఫీజును రూ.200 కు తగ్గించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిమ్నాస్టిక్స్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ ఆర్.పి.ఆర్ విఠల్, చీఫ్ కోచ్ నరసింహారెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేశ్వరరెడ్డి, సెక్రటరీ ఎన్. సుబ్బారావు, తెనాలి డబుల్ హార్స్ చైర్మన్ మోహన్ శ్యాం ప్రసాద్, రెడ్ క్రాస్ సభ్యులు వడ్లమాని రవి, వివిధ జిల్లాలకు చెందిన కోచ్‌లు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుచేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. ఈ మేరకు కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరికి చెందిన లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కేక్ కట్ చేయించి, అనంతరం మంత్రిని శాలువాలతో సత్కరించారు. స్వర్ణకారుల 60 ఏళ్ల కలను మంత్రి నారా లోకేష్ నెరవేర్చారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులతో పాటు పెద్దఎత్తున స్వర్ణ కార్మికులు పాల్గొన్నారు.

## పోషకాహారం అందించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజలందరికీ సురక్షితమైన పోషకాహారం అందించడం పాలకుల కనీస కర్తవ్యమని హెల్త్ అవేర్‌నెస్ అధ్యక్షులు అచ్యుత ఇందుశేఖర్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం అవగాహన సంస్థ కార్యాలయంలో 'మెరుగైన జీవితం భవిష్యత్తు కోసం ఆహార హక్కు' అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇందుశేఖర్ మాట్లాడుతూ ఆహార భద్రత అంటే ఆరోగ్యకరమైన జీవనాన్ని గడిపేందుకు అవసరమైన సురక్షితమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రజలందరికీ అన్ని కాలాల్లో అందుబాటులో ఉండడమేనన్నారు. పోషకాహార ప్రచారకులు టి.నారపరెడ్డి మాట్లాడుతూ భారతదేశం లో ఆహార భద్రత గురించిన ఆందోళన అందరినీ కలిచివేస్తుంద న్నారు. దేశంలో 27 కోట్ల మంది ఇప్పటికీ ఆకలితో ఉంటున్నారని, ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ దిగుబడులు పెంచడంలో వాతావరణ మార్పులు ఎదుర్కోవటం లాంటి వాటిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యావేత్త రవిబాబు, సంస్థ సీనియర్ సభ్యులు వెంకటరత్నం ప్రసంగించారు.

## ఎరువుల మందుల వ్యాపారుల సమస్యలు పరిష్కారించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడును ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి, కోశాధికారి కొత్తపల్లి విజయ కుమార్, ఉపాధ్యక్షులు చెక్కా రవికుమార్, భీమవరపు శ్రీనివాసరెడ్డిలు ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి అచ్చెనాయుడు దృష్టికి తీసుకెళ్ళి వినతి పత్రం అందజేశారు. స్పం దించిన మంత్రి కింజరపు అచ్చెనాయుడు ఎరువులు, పురుగు మందులు విషయంలో మీరు ఎదుర్కొంటున్న సమ స్యలను ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్ళి పరిష్కరిస్తానన్నారు. మంత్రికి వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బుర్రముక్కు సంజీవరెడ్డి, అనంతపురం వారు ఉన్నారు.

## ప్రజలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజలకు అండగా ఉండి, వారికి జవాబుదారి తనంతో ఉండే ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి సమస్యల వినతులు స్వీకరించి, వాటి పరిష్కరించాలని అధికారులకు చరవాణి ద్వారా సూచించారు. నగరంపాలెం ప్రాంతంలో రోడ్డు ప్రక్కన చిన్న వ్యాపారాలు చేసుకునే తమని మున్సిపల్ అధికారులు వచ్చి, వెంటనే మీ తోపుడుబండ్లను తొలగించమని వచ్చారని, తమను ఆదుకోవాలని చిరు వ్యాపారులు కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే... అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడుతూ...పేదలు తమ పొట్ట కూటి కోసం చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని వారి పట్ల మానవతా దృక్పథంతో నడుచుకోవాలని, చిరు వ్యాపారులు కూడా రహదారికి అడ్డుగా లేకుండా, ఎవరికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని వారికి సూచించగా, అధికారులు సానుకూలంగా స్పందించారు. ప్రజలు పార్టీ కార్యాలయానికి వచ్చి అనేక సమస్యలు తెలియజేస్తున్నారని, ప్రజల నుంచి వచ్చిన వినతులన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## బీసీలకు రక్షణ కవచం బీసీ రక్షణ చట్టం : వేములకొండ శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బీసీ రక్షణ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచం లాంటిదని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో బీసీలకు రక్షణ చట్టం విధివిధానాలపై బిసి మంత్రులు సమావేశమవ్వడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు. వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు ఆ సామాజిక వర్గానికి మంత్రులు స్పష్టం చేసారన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న అన్ని అంశాలను సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నారని స్పష్టం చేశారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. బీసీ రక్షణ చట్టంతో బీసీల్లో తీవ్రంగా వెనుబడిన కులాలకు సైతం మేలు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య, బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లె ఈశ్వరరావు, చిన్నకొండలరావు, తుమ్మేటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ వీసీ కార్యదర్శికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చేబ్రోలు మండ లం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా సేవలందిస్తున్న సీహెచ్ వెంకటశివ వర్మకు గుంటూరు పరిధిలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మె ంట్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ 'ఎంప్లాయీ రెటెన్షన్ స్ట్రాటజీస్ ఇన్ బిజినెస్ ప్రాసెస్ అవుట్ స్టాండింగ్ సెక్టార్(విత్ స్పెషల్ రిఫరెన్స్ టు సెలెక్ట్ కాల్ సెంటర్స్ ఎట్ హైదరాబాద్-యాన్ ఎంపిరికల్ స్టడీ' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలోని మానవ వనరుల విభాగాధిపతి ప్రొఫెసర్ నాగరాజు బట్టు గైడ్‌గా వ్యవహరిం చారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన సీహెచ్ వెంకటశివ వర్మను విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ ప్రత్యేకంగా అభినందించారు.

## కళాకారులకు సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో జానపద, రంగస్థల కళాకారులకు సత్కార కార్యక్రమం అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గాదె రత్నారెడ్డి, విజయ్ కుమార్‌లను గురువారం ఘనంగా సత్కరించారు. అనంతరం అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తగుంటూరు నగరంలో విద్యావేత్తగా, గాయకుడిగా, నటుడిగా, కళాపోషకునిగా, విశ్వశాంతి ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షునిగా విశేష సేవలందిస్తున్న రత్నారెడ్డి అభినందనీయులని కొనియాడారు. అదేవిధంగా తెనాలికి చెందిన విజయకుమార్ బహుముఖ ప్రజ్ఞా శాలి అని, నటుడిగా, జానపద కళా రంగ నిష్ణాతుడిగా, గాయ కుడిగా, వక్తగా, రచయితగా విశేష కృషి చేస్తున్నారని, కళా రంగానికి వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పింగళి భాగ్య లక్ష్మీ, రామకృష్ణారెడ్డి, మల్లేశ్వరరావు, శివ ప్రసాద్, దిలీప్‌లు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి: వాల్మీకి బోయ మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా గురువారం మంగళగిరి మండలం యర్రబాలెం వాల్మీకి బోయ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జయంతి పురస్కరించుకుని వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. టిడిపి నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు, అమరావతి వాల్మీకి బోయ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లబోతుల లక్ష్మయ్య, జనసేన నాయకులు లేళ్ల సాయి నందన్, టిడిపి నాయకులు నీలం అంకరావు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి నివాళులు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఎమ్మెల్సీ ఓటు ఉచిత నమోదు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దాచేపల్లి : కృష్ణా, గుంటూరు జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో అర్హులైన వారంతా తమ ఓటును నమోదు చేసుకోవడం కోసం ప్రభుత్వం ఒక అవకాశం కల్పిం చింది. ఆ గడువు లోపు దరఖాస్తు చేసుకోవడం కోసం యూటీఎఫ్ మండల శాఖ నాయకులు నారాయణ పురం కార్యాలయంలో గురువారం ఉచిత ఓటు నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ శాఖ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఉచితంగా ఓటును నమోదు చేస్తున్నట్లు చెప్పారు.

## జీవాలకు నట్టల నివారణ

విశాలాంధ్ర-దుర్గి : దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో పశు వైద్యశాల ఆవరణలో దుర్గి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఏచూరి (సునీత)సాయిశంకర్, సర్పంచ్ దొండపాటి చెన్నయ్య చేతుల మీదుగా గొర్రెలు, మేకలలో నట్టల నివారణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. పశు వైద్యరాలు డాక్టర్ వై.నాగవల్లి గొర్రెలు, మేకలు కాపలా దారులను ఉద్దేశించి మాట్లాడుతూ నట్టల నివారణ మందులు జీవాలకు క్రమం తప్పకుండా వేస్తే కలిగే లాభాలను వివరిం చారు. గ్రామ పెద్దలు కూడా పాల్గొని జీవాలకు నట్టల నివారణ మందులు తాగించారు.

## బీసీలకు రక్షణ చట్టం అమలు అభినందనీయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతోం దని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ చెప్పారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుక బడినవర్గాల వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమల్లో భాగంగా రాష్ట్రంలోని బీసీలకు పలు కార్యక్రమాలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్‌లో భాగంగా వెనుకబడిన తరగతుల వారికి భరోసా కల్పిస్తూ ఇచ్చిన బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందన్నారు బీసీలపై దూషణలు, దాడులు, వేధింపులు, ఇతర అఘాయిత్యాలకు పాల్పడితే 6 నెలల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించనున్నారని వెల్లడించారు. రెండోసారి/తదుపరిసారి నేరానికి పాల్పడితే కనీసం రెండేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తారని, ఈ శిక్షను పదేళ్ల వరకు పొడిగించొచ్చు వివరించారు.

## నేత్రదానంతో మరొకరికి చూపునివ్వడం అభినందనీయం

విశాలాంధ్ర-శావల్యాపురం : చనిపోయిన వ్యక్తి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరికి చూపును ప్రసాదించడం అభినందనీ యమని అమ్మ నేత్ర, అవయవ శరీర దాన ప్రోత్సాహకుల సంఘం పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ సంద్ర పాటి చలపతిరావు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామానికి చెందిన కుమ్మరపల్లి రామయ్య (మిల్లు రామయ్య) గురువారం మృతి చెందారు. మృతుడు రామయ్య నేత్రాలను దానం చేసేందుకు కుటుంబసభ్యులు అంగీకారం తెలిపారు. చలపతిరావు పెదకాకానిలోని శంకర్ ఆసుపత్రి వారికి సమాచారం అందించగా ఐబ్యాంక్ సిబ్బంది వేల్పూరు గ్రామానికి వచ్చి మృతుని కంటిలోని రెండు కార్నియాలు సేకరించారు. సంద్రపాటి చలపతిరావు మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైనా నేత్రాలను దానం చేయవచ్చని తెలిపారు. నేత్రదానం చేయ దలచు కొన్నవారు చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని ఐస్‌బాక్స్ లో పెట్టనివారు ఆరు గంటల లోపు, ఐస్‌బాక్స్‌లో పెట్టిన ట్లైతే 8 గంటల లోపు నేత్రాలను దానం చేయాలని తెలి పారు. నేత్రదానం చేసిన మృతుని కుటుంబ సభ్యులు కుమ్మరపల్లి వీరబ్రహ్మం, ప్రసన్న, లోహిత్ కుమార్‌లు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కృషి

– సత్తెనపల్లిలో ఆర్ఓబీ నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలో వేలాది కుటుంబాలు.. సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, పెద్దకూర పాడు మండలాల్లోని సుమారు 30 గ్రామాల ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రైల్వే గేటు సమస్య పరిష్కారం కాబోతుంది. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కృషి ఫలించింది. ఆర్ఓబీ నిర్మాణానికి (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్)డిపిఆర్ సిద్ధం చేయాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ఉన్నత స్థాయి నుంచి మార్గదర్శకాలు అందాయి. డీపీఆర్ తయారైన వెంటనే నిధులు మంజూరై పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరింప జేశారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సత్తెనపల్లి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని ప్రజల రుణం తీర్చుకుంటానని కన్నా పునరుద్ఘాటించారు.

## ఏఎన్‌యూ డిగ్రీ 5, 6 సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఏఎన్‌యూ) ఆగస్టులో నిర్వహించిన డిగ్రీ 5వ, 6వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితా లను గురువారం తాత్కాలిక వీసీ ఆచార్య కె.గంగాధర రావు విడుదల చేశారు. బీకాం, బీఏ, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బీఏ ఓఎల్ కోర్సులకు సంబంధించి ఫలితాలు వెల్లడించి నట్లు పేర్కొన్నారు. 5వ సెమిస్టర్‌లో 5973 మంది విద్యార్థులకు 4095 మంది 6వ సెమిస్టర్‌లో 300 మందికి 202 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొ న్నారు. ఫలితాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.anu.ac.in లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి ఏ.శివప్రసాదరావు మాటా డుతూ ఫలితాలకు సంబంధించి విద్యార్థులకు సందే హాలు ఉంటే రివాల్యుయేషన్ చేసుకోవచ్చని సూచిం చారు. నవంబర్ 2వ తేదీలోగా రీవాల్యుయేషన్, జవాబు పత్రాన్ని పర్సనల్ వెరిఫికేషన్ చేసుకోవ డుకు ఆఖరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పర్సనల్ వెరిఫికే షన్, రీవాల్యుయేషన్ ఒక్కొక్క పేపర్‌కు రూ.14 90 ఫీజు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహా చలం, డిగ్రీ పరీక్షల తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య ఎన్‌వీ కృష్ణా రావు, రీసెర్చ్ సెల్ తాత్కాలిక కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్, ఇంజినీ రింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, పరీక్షల నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాష్‌రావు, వై.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో జ్యోతి వర్మకు బ్రాంజ్ మెడల్



విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గోవాలో జరుగుతున్న నేషనల్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ మెన్ అండ్ ఉమెన్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ పాల్గొన్న గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన మహిళా పవర్ లిఫ్టర్ పి.జోతి వర్మ ఈ పోటీల్లో మాస్టర్స్–2 విభాగంలో 69 కేజీ కేటగిరి బెంచ్ ప్రెస్ పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ మూడవ స్థానం సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని గురు వారం తెలియజేశారు. గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ చరిత్రలో నేషనల్ స్థాయిలో మాస్టర్–2 విభాగంలో ఈ ఘనత సాధించిన మొట్టమొదటి మహిళా పవర్ లిఫ్టర్‌గా ఆమె చరిత్ర సృష్టించారు. ఈ విజయం పట్ల ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గంట వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారా యణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సకల కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఆర్ఎన్ వంశీకృష్ణ, కోశాధికారి జి.వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ బి.ప్రసాద్, బి.చంద్రిక, భాస్కర్, జాయింట్ సెక్రెటరీలు జి.సాయి రేవతి, ఎస్‌డి మస్తాన్ వలి, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ ఏ.పవన్ కుమార్, పి.సందీప్, జి.నాగమల్లేశ్వరరావు, కె.మధు బాబు, ఎస్‌కే సుభాని, క్రీడాకారులు క్రీడా అభిమానులు జ్యోతి వర్మని అభినందించారు.

## మద్యం షాపు ప్రారంభం

విశాలాంధ్ర-విజయపురిసౌత్: పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్, విజయపురిసౌత్‌లో గురువారం ప్రయివేటు మద్యం షాపును టీడీపీ నాయకుడు మద్దిగపు వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారం భించారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం షాపుల్లో మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉండేవి కావు. బెల్టు షాపుల్లో క్వార్టర్ బాటిల్‌కు రూ.100 అధికంగా వసూలు చేస్తూ వైసీపీ నాయకులు లక్షల్లో సొమ్ముచేసుకున్నారు. పైగా పక్కనే సరిహద్దు ప్రాంతమైన తెలంగాణ నుంచి మద్యం తాగినా, తెచ్చుకున్నా పోలీసులతో కేసులు పెట్టించేవారు. బాధలు దిగమింగుకున్న మద్యం బాబులు ఏపీలో అన్ని మద్యం బ్రాండ్లు అందుబాటులోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాలలో పల్లె పండుగ

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని తిమ్మాపురం, గింజెనపాడు, కారుచోల గ్రామాల్లో గురువారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. 31 లక్షల రూపాయల ఉపాధిహామీ నిధులతో సిసి రోడ్లు, ప్రహరీ గోడకు శంఖు స్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, ఈఓపీఆర్డీ జాకీర్ హుస్సేన్, నాయకులు టి.రాజేశ్వరి, దేవరపు చౌదరి, మునాఫ్, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్‌డివిజన్) గురజాల వారి కోర్టులో

I.A. No. 623 / 2019 in O.S. No. 148 / 2017

బిట్వీన్ :

చిట్టెం రాఘవయ్య ...పిటీషనర్/వాది

మరియు

కనిగిరి నాగేశ్వరరావు(డైడ్)వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To

ఆర్.3: శోభారాణి, భర్త లేటు నాగేశ్వరరావు.

ఆర్.5: కనిగిరి సుమంత్.తండ్రి లేటు నాగేశ్వరరావు

ఆర్.6: కనిగిరి సుస్మిత, తండ్రి లేటు నాగేశ్వరరావు, అందరి నివాసం:డో.నెం.3-59, తేలుకుట్ల గ్రామం మరియు పోస్టు, గురజాల మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావా లో 3వ రెస్పాండెంటుకు భర్త, 5,6 రెస్పాండెంట్స్‌కు తండ్రి అయిన కనిగిరి జానకి రామయ్య గారి కుమారుడు కనిగిరి నాగేశ్వరరావు మరణించిన దరిమిల మిమ్ములను ఆయన వారసులుగా చేర్పించమని వాది / పిటీషనర్ పై నెంబరు I.A. 623/19 మరియు ఇతర పిటీషన్లు దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్లు మరియు దావా పెండింగ్ మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించినను పిటీషన్స్ దావా పెండింగ్ విషయము తెలిసిఉండి కూడా మీరు ఉద్దేశ పూర్వకంగా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై కోర్టువారు ఇందు విషయమై మీపై ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచమని ఆదేశించియున్నందున తెలియపరచడమైనది. మీ హాజరు నిమిత్తం సదరు I.A.No.623/2019 మరియు ఇతర పిటీషన్స్ డి.05-11-2024వ తేదిన వాయిద అయివున్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని వకీలుగారి ద్వారా గాని పై కోర్టు వారి యెదుట హాజరు అయి మీకుగల ఆక్షేపణలను తెలుపకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు కేసును విచారించి తీర్మానించెదరు అని ఇందు మూలముగా తెలియచేయుడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 05-11-2024

కనకం ఆదినారాయణ, న్యాయవాది, గురజాల, పల్నాడుజిల్లా. ఏ.పి. సెల్: 9885135746

CHANGE OF NAME

I, Velupuri Vijay Kumar (Old Name), S/o. Velpuri Krishna Rao, residing at # 12-270, NTR Colony, Near Railwy Bridge, Tadepalle, Guntur District, Andhra Pradesh. I have changed my name to Velpuri Vijay Kumar (New Name). Hence forth I will be known as VELPURI VIJAY KUMAR

ప్రకటన

మా క్లయింటు పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, త్రిపురాపురం గ్రామ నివాసి కోనంకి కోటయ్య గారి కుమారుడు హనుమంతరావు, సెల్ : 8341459018 ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

వినుకొండ ఎస్.ఆర్.ఒ నందు మా క్లయింటు కోనంకి హనుమంతరావు పేర రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు ద.నెం.5223/2008, డి. 26-07-2008ను మా క్లయింటు నూజెండ్లలో ఫోటోస్టాట్ తీయించు నిమిత్తం వెళ్తుండగా డి.15-10-2024న సదరు దస్తావేజు మార్గమధ్యలో జారి పడిపోయినది. తదుపరి ఈ దస్తావేజు కొరకు వెతికినను కనిపించలేదు. ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల పై తెలిపిన నా అడ్రస్‌కు కానీ లేక మా క్లయింటు అడ్రస్‌కు కానీ వెంటనే అందజేయగలరు.

పి. సైదారావు, బి.కామ్, బి.ఎల్, అడ్వకేట్, లాయర్స్ స్ట్రీట్, కొత్తపేట, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా. సెల్ : 9440825595 saidarao.potluri@gmail.com

పాస్‌పోర్టు పోయినది

నేను G2571484 అను నెంబరుతో పాస్‌పోర్టు కలిగియున్నాను. డి. 15-10-2024న జిరాక్స్ కొరకు దుర్గి బస్టాండ్ సెంటర్‌నకు వెళ్ళగా సదరు నా పాస్‌పోర్టు దారిలో ఎక్కడో జారీ పడిపోయి కనిపించియుండలేదు. నేను చుట్టుపక్కల మరియు నేను వచ్చిన మార్గమధ్యములో వెతుకగా ఎక్కడా కనిపించలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.

వరికల్లు పద్మావతి, తండ్రి నాసరయ్య, 1-288, వనం, దుర్గి గ్రామం & మండలం, పల్నాడుజిల్లా.

## రైతు శ్రేయస్సే ప్రభుత్వ ముఖ్యోద్దేశం

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : రైతు శ్రేయస్సు ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం ఏనుగుపాలెం గ్రామం నందు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పశుసంవర్ధక శాఖ వారిచే అందించు గొర్రెలు మేకలలో నట్టల నివారణ మందులను జీవాలకు తాపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులలో ఈ కార్యక్రమం ప్రతి రైతుకు తెలిసేలా చేయాలని, నట్టల నివారణ మందు యొక్క ఉపయోగాలను తెలియపరచి రైతుకు మేలు జరిగేలా చేయాలని సిబ్బందికి సూచించారు. అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సంవత్సరానికి రెండు సార్లు వచ్చే ఈ నట్టల నివారణ మందులను ప్రతి రైతు సేవా కేంద్రాల్లో అనిమల్ హస్బెండ్ అసిస్టెంట్ల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జీవాలు కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బిల్లా శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఆర్‌పీ వీపీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొరదల జ్యోతి

విశాలాంధ్ర-మాచర్ల: హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ మరియు వెల్ఫేర్ అవేర్నెస్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన కొరదల జ్యోతి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. కొరదల జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఎక్కడైనా మానవ హక్కులకు భంగం కలిగితే న్యాయ స్థానాలను ఆశ్రయించ వచ్చునన్నారు. వినియోగ దారులు క్రయ విక్రయ సమయాలలో మోసపోతే హ్యూమన్ రైట్స్ ను సంప్రదించవచ్చునన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన గురజాల అప్పారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనులకు నిత్యావసరాలు పంపిణీ



విశాలాంధ్ర-తెనాలి : నిరాశ్రయులైన కొలకలూరు గిరిజనులకు ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అంజలి రావూరి గురువారం బియ్యం, కూరగాయలు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. అంజలి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కాలువ కట్ట వంతెన కింది జీవిస్తున్న నిరుపేదలైన గిరిజనులకు తక్షణ సాయంగా నిత్యావసరాలను అందజేశామన్నారు. ప్రభుత్వం ఇలాంటి నిరాశ్రయులను గుర్తించి వసతి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రావూరి సురేష్‌బాబు, ట్రస్ట్ వాలంటీర్ షేక్ షబ్బీర్, బొంత కృపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధర్మవరంలో రీసర్వే గ్రామ సభ

- తహసీల్దార్ ఫణీంద్రకుమార్

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ధర్మవరం సచివాలయం వద్ద రీసర్వే గ్రామ సభ జరుగుతుందని తహశీల్దార్ ఐ. ఫణీంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే గ్రామ సభకు రీసర్వేలో సమస్యలు ఉన్న రైతులు విచ్చేసి అర్జీలు అందజేయాలని కోరారు. ఈ సభలో మండల సర్వేయర్, వీఆర్వో, విలేజ్ అసిస్టెంట్ సర్వేయర్ పాల్గొంటారన్నారు. 19న శ్యామరాజుపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ జరుగుతుందని తహశీల్దార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రైఫిల్ షూటింగ్‌లో కేఎల్‌యూ విద్యార్థికి బంగారు పతకాలు

విశాలాంధ్ర-తాడేపల్లి: గత నెల 26 నుంచి అక్టోబర్ 7 వరకు పెరు దేశం లోని లిమా లో జరిగిన జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్షిప్ లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి రైఫిల్ షూటింగ్ లో పోటీ పడిన కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి నేలవల్లి ముఖేష్ ఐదు బంగారు పతకాలను సాధించినట్లు వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వర్సిటీలో సిఎస్ఐటి మూడవ సంవత్సరం చదువుతున్న నేలవల్లి ముఖేష్ మొత్తం ఆరు విభాగాలలో జాతీయ జట్టుకు ఎంపికై 10 పతకాలకు పోటీ పడగా అందులో ఐదు బంగారు పతకాలు సాదించారు. 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగతంగా ఒక బంగారు పతకం, జట్టు విభాగంలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ రెండవ బంగారు పతకం, 25 మీటర్ల జట్టు విభాగంలో మూడవ బంగారు పతకం, ర్యాపిడ్ ఎయిర్ పిస్టల్ జట్టు విభాగంలో నాలుగవ బంగారు పతకం, 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జట్టు విభాగంలో ఐదవ బంగారు పతకం సాదించినట్లు ఆయన తెలిపారు. వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్, వ్యాయామ అధ్యాపకులు విద్యార్థి నేలవల్లి ముఖేష్ కు అభినందనలు తెలిపారు.

## నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పురాణ భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని రచించిన ఘనత పొందిన వాల్మీకి మహర్షి జన్మదినాన్ని వాల్మీకి జయంతిగా జరుపుకుంటామని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. హిందూ సంప్రదాయంలో వాల్మీ గొప్పకవులు, ఋషులలో ఒకరిని అన్నారు. ఆయన రచనలలో ఒక్కటైన రామాయణం శ్రీరాముడు, అతని భార్య సీత, వారి సహచరుడు హనుమంతుని కథను చెబుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించడం అభినందించ దగ్గ విషయమని ఆయన అన్నారు.

# దేశవ్యాప్తంగా నదులు అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : దేశ వ్యాప్తంగా ఉన్న నదులను, జల వనరులను, అనుసంధానం చేయాలని బీజేపీ మాజీ నాయకులు మైలా శ్రీనివాసరావు అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న జల వనరులను అనుసంధానం చేయాలని దీనివల్ల వరద ముప్పు నివారణ చర్యలు తీసుకోవచ్చని అన్నారు. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సురేష్ ప్రభు ఆధ్వర్యంలో ఇంటర్ లింకింగ్ ఆఫ్ రివర్ అను ఒక టాస్క్ ఫోర్సును 2001లో అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఏర్పాటు చేశారని, 2002లో టాస్క్ ఫోర్స్ తమ నివేదికను సమర్పించిందన్నారు. సింధు, బ్రహ్మపుత్ర, గంగ, యమునా, మహానంది, నర్మదా, గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి, మొదలగునవి మన దేశంలో పెద్ద నదులు, ఈ నదుల మొత్తం 2,40,000 చదరపు కిలోమీటర్లు ప్రవహిస్తున్నాయి. ఈ నదులకు ఉపనదులు 20 వేల చదరపు కిలోమీటర్ల పైగా పాయలు కలిగి ఉన్నాయి. ప్రతి ఏటా ఎక్కడో అక్కడ వరదలు ఏర్పడి ప్రాణనష్టం, పంటలు నష్టం, ఆస్తి నష్టం కలిగి సుమారు రూ.53 వేల కోట్ల నష్టం జరుగుతున్నదన్నారు. నష్ట నివారణ చర్యలు తీసుకోవటానికి నది జలాలు అనుసంధాన ప్రక్రియ తప్పనిసరి అని అన్నారు. దీనిపై కేంద్ర జల సంఘం వారు అధ్యయనం చేసి కేంద్ర క్యాబినెట్ మంత్రి వర్గానికి తగు ప్రణాళికలు సమర్పించి ఈ కార్యక్రమాన్ని 2030 సంవత్సరానికి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## 19న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2

విశాలాంధ్ర-గుంటూరు: ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్సు ఘనంగా నిర్వహించింది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు. మేఘ సందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్‌కు మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చిందన్నారు. యాంకర్ వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్‌లతో వీక్షకుల్లో ఉత్సాహం నింపిందన్నారు. టాలీవుడ్ లక్ష్మీపెయిర్ తరుణ్, శ్రియ శరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగిందన్నారు. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధి గాంచిన సన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారన్నారు. తరుణ్‌తో జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫామెన్స్ షోకి హైలెట్గా నిలిచాయన్నారు. ఉత్తేజకరమైన, వినోదభరితమైన, భావోద్వేగ భరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు. ప్రతిభ, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్ఠాత్మక జీకుటుంబం అవార్డులు 2024 అందుకున్న క్షణాల్లో జీతెలుగు వేదికగా మీరూ భాగంకావాలన్నారు.

## ఫైర్ అనుమతి లేని విద్యా సంస్థలుపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : అగ్నిమాపక శాఖ అనుమతి (ఎన్‌ఓసీ)లేకుండా గురజాల, దాచేపల్లి మండలాల్లో నడుపుతున్న పలు ప్రైవేట్ విద్యా సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కోట సాయి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అగ్ని మాపక శాఖ జిల్లా కార్యాలయంలో సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు చెప్పారు. అన్ని విద్యా సంస్థలను విచారించి ఎన్‌ఓసీ లేని వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతో పాటు విక్రమ్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-వినుకొండ రూరల్: రాష్ట్రంలో వైసీపీ-కూటమి ప్రభుత్వాల మధ్య తేడా ఏమిటో నాలుగు నెలలుగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే చెబుతున్నాయన్నాయని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ మండలం ఏనుగుపాలెం, పిట్టంబండగ్రామాలలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ శంకుస్థాపన చేశారు. ఏనుగు పాలెంలో రూ.14 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పిట్టం బండలో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు, వినుకొండ మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దూకూరి రామ బ్రహ్మం, వజ్రాల కృష్ణ రెడ్డి, మక్కెన కొండలు, అధికారులు పాల్గొన్నారు.

## కిడ్నీ సమస్య బాధితురాలికి రక్తదానం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఒక స్త్రీకి అత్యవసరంగా రక్తం అవసరం అవగా, మానవ సేవా సమితి సభ్యులు చందు అనే విద్యార్థి రక్తం దానం చేశారు. చందు మాట్లాడుతూ పీవీ సురేష్ అన్నకి ఇటీవల ఢిల్లీలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ అంతర్జాతీయ సంస్థ డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా అన్న స్ఫూర్తితో నేను రక్తం ఇస్తున్నాను, అనేక పర్యాయాలు పీవీ సురేష్ అన్నస్ఫూర్తితో ఇచ్చానన్నారు. ఉమ్మడి వెంకట చంద్రశేఖర్ (చందు)ని హృదయపూర్వకంగా అభినందించారు.

## కృష్ణానది తీరాన మహిళపై ఐదుగురు దాడి

విశాలాంధ్ర-దాచేపల్లి : కృష్ణానదీ తీరానున్న రామాపురంలో ఓ మహిళపై దాడి చేసిన సంఘటనలో ఐదుగురు నిందితులపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చాట్ల యశోద అనే మహిళ ఒక బాలుడిని ఎత్తుకొని చేతితో విక్టరీ సింబల్‌ను చూపించినందుకు ఆమెను దుర్భాషలాడుతూ దాడి చేసి కొట్టారు. దాంతో ఐదుగురు నిందితులు పెద సైదులు, నాగరాజు, నాని, సైదులు, మరియదాసుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు.

## రామాయణం ప్రతిఒక్కరూ చదవాల్సిన గ్రంథం: మేయర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రామాయణం ప్రతిఒక్కరూ చదవాల్సిన మహా గ్రంథమని, అటువంటి గ్రంథాన్ని రచించిన ఆది కవి వాల్మీకి జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. గురువారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ నారద మహర్షి సూచనల మేరకు మహా భక్తునిగా మారిన వాల్మీకి రామాయణం వంటి మహా గ్రంధాన్ని రచించారన్నారు. రామాయణంలో న్యాయం, ధర్మం, పాపం, పుణ్యం వంటి వాటిని సూచిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ కులమతాలకు అతీతంగా రామాయణం, మహాభారతం వంటి వాటిని చదవటం వలన సమాజంలో ఏవిధంగా జీవించాలో తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం కోసం కృషి చేయడమే వాల్మీకికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్. శ్రీనివాస్, ఎస్ఈ నాగ మల్లేశ్వర రావు, ఎంహెచ్ఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీల్లో పల్లె పండుగ సంబరాలు

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని శ్రీనగర్, రామాపురం, గామాలపాడులో గురువారం నాయకులు, అధికారులు పల్లె పండగ సంబరాలు నిర్వహించారు. మూడు పంచాయతీల్లో రూ.45 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, అదేవిధంగా రూ.14 లక్షలతో ఆరు గోకులాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఓ మల్లికార్జునరావు, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ శ్రీనివాసనాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



## క్యాజువల్ లీవ్‌లు అమలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: నగరపాలక సంస్థలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపరింటెండింగ్ ఇంజనీర్ కొడాలి నాగమల్లేశ్వరరావుని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్- టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులు మూడి మధుబాబు ఆధ్వర్యంలో ఆ యూనియన్ నగర కమిటీ సభ్యులు గురువారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా మధు బాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు గత కొంతకాలంగా సంవత్సరానికి 15 రోజులు క్యాజువల్ లీవులు అమలు చేస్తున్నారని, జిఓ ఆర్టీ నెంబర్ 39 ప్రకారం మహిళా కార్మికులకు ఈ 15 రోజుల క్యాజువల్ లీవులు కాకుండా అదనంగా ఐదు రోజులు క్యాజువల్ లీవులు అమలు చేస్తున్నారని కానీ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 1060 మంది ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈ క్యాజువల్ లీవులు అమలు చేయకపోవడం దురదృష్టకరమని వెంటనే మీ దృష్టికి తీసుకొచ్చిన ఈ క్యాజువల్ లీవ్ సమస్యను పరిష్కరించి ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ఈ లీవులు అమలయ్యే విధంగా అదేవిధంగా మహిళా కార్మికులకు 15 రోజులతో పాటు అదనంగా ఐదు రోజులు సెలవులు ఇచ్చే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ రాయపూడి కోటి బాబు, ట్రెజరర్ నాకి పోగు సుమన్, జాయింట్ సెక్రెటరీ వేపూరి రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి యేసు బాబు, కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## గోకులం షెడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని పొడపాడు, పాడిపండ్ల గ్రామాల్లో పల్లె పండుగ వాతావరణం ఉత్తేజ భరితంగా కనిపిస్తుంది. గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా చేసేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు నివేదికలు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారాలతో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుడతామని మండల కనీసం పార్టీ అధ్యక్షులు రమేష్ అన్నారు. సిద్ధం చేసిన ప్రతిపాదనలు సంబంధిత జిల్లా శాఖాధికారులకు పంపుతున్నారు. గ్రామాల్లో ఒక్కొక్కటి 2 లక్షల 30 వేల రూపాయల అంచనా వ్యయంతో గోకులం షెడ్లు నిర్మాణాలకు ప్రజాప్రతినిధులు,అధికారులు లబ్ధిదారులతో కలసి శంఖు స్థాపనలు చేశారు. బెల్లకొండ రాంగోపాలరావు, గల్లా బాబురావు, పాడిబండ్ల బాలయ్య, సర్పంచ్ హనుమంతరావు, మస్తాన్ షరీఫ్, పాడిపండ్ల శివయ్య, ఎంపీడీఓ రామకృష్ణ, తహశీల్దార్ డానియల్, శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : గర్భిణీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే కాన్పులు చేసుకునేలా సలహాలు, సూచనలు ఏఎన్ఎంలు అందించాలని, ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే అన్ని రకాల సదుపాయాలను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని పల్నాడు జిల్లా డీఎంహెచ్ఓ రవి అన్నారు. శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హస్పిటల్ పరిస రాలు, కాన్పుల గది, మాతాశిశు సంరక్షణకు చేస్తున్న సేవలు, వాక్సినేషన్, ఆన్‌లైన్ నమోదు, పీహెచ్‌సీ రికార్డులు, ఓపీలు, ల్యాబ్ పరీక్షలు, మందుల నిల్వలను పరిశీలించారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న ఏఎన్ ఎంలను పీహెచ్‌సీకి పిలిపించి పనితీరును మెరుగుపరచుకోవాలని లేకపోతే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికా రులు మాన్యం రాధాకృష్ణన్, సూపర్‌వైజర్ ఏడుకొండలు, ఉమాదేవి, స్టాఫ్‌నర్స్ ధనలక్ష్మి, పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించి వారు స్వయం ఉపాధి రంగాలలో మెరుగైన అవకాశాలు పొందేలా శిక్షణ అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులకు సూచిం చారు. గురువారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులైన పీడీ డీఆర్డీఏ, మెప్మా, ఏపిఎస్ఎస్డీసి, డిఐసి, ఎన్ ఏసి, సీడాప్, నిడ్ క్యాప్, జిల్లా ఉపాధి శాఖల అధికా రులు, నిర్మాణ రంగం, ఆటో మొబైల్, ఐటి, జ్యూయలరీ, అగర్ బత్తి అసోసి యేషన్, లెదర్ పరిశ్రమల రంగాల ప్రతి నిధులతో యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్, ప్లేస్మెంట్ కల్పించి ఉపాధి అవకాశాలు అందించే అంశాలపై సమీక్ష నిర్వహించారు. సీడాప్‌తో కలసి నిరు ద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి అవకా శాలు కల్పించడం జరుగు తుందని, శిక్షణకు హాజరయ్యే దూరప్రాంతా యువతకు ఉచిత వసతి సౌకర్యం కల్పిం చడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి రమాదేవి తెలిపారు. అగర్ బత్తి అసోసి యేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎక్కువ మందికి తక్కువ ఖర్చుతో ఉపాధి అవకాశాలు కల్పించాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఎలక్ట్రిక్ కార్లు, స్కూటర్ల మెకానిజం నేర్పించడం, సెల్ ఫోన్, టీవీ, ల్యాప్ టాప్ రిపేర్లలో ట్రైనింగ్ ఇచ్చి బ్యాంకు లోన్ ద్వారా సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ కల్పించాలన్నారు. అలాగే ఫ్లెక్సీ ప్రింటింగ్, లిఫ్ట్‌ఆపరేట ర్‌గా ట్రైనింగ్ ఇప్పించి యువత స్వయం ఉపాధి పొంది సొంత కాళ్ళ మీద నిలబడేలా జీవనోపాధి కల్పించవచ్చ న్నారు. నిడ్‌క్యాప్ ప్రతినిధి మాట్లాడుతూ గత సంవ త్సరం పియం అజయ్ ప్రోగ్రాం క్రింద మూడు వందల మందికి శిక్షణ ఇవ్వడానికి ఎదురు చూస్తున్నామని, ఎవరు ముందుకు రావడం లేదని అందరు డిగ్నిటీ ఆఫ్ లేబర్ కోరుకుంటున్నారన్నారు. లెదర్ పరిశ్రమపై అవగాహన లేక యువత లెదర్ పరిశ్రమలో ఉపాధి అవకాశాలు పొందడానికి ఇష్టపడడం లేదన్నారు. నిరుద్యోగ యువత తల్లితండ్రులు కూడా తమ పిల్లలకు మంచి ఉద్యోగం వస్తుందని చెపుతున్నారని, శిక్షణకు పంపడం లేదని, మహిళలు వివాహం అనంతరం ఉద్యోగం మానివేసి వెళు తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ టి.విజయ లక్ష్మీ జిల్లా ఉపాధి అధికారి వి.రమాదేవి, డిఎస్ డిఓ కె.సంజీవరావు, స్కిల్ డెవలప్మెంట్ అడిషనల్ మేనేజర్ ప్రసన్న కుమార్, ఏ.డి ఎన్ ఏ సి వి.నరసింహ రావు, డిస్ట్రిక్ట్ మేనేజర్ సీడాప్ బి. శివరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని, వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ నేడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాముల సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందన్నారు. అనంతరం వాల్మీకి కుల సంఘాల నాయకులు తెలిపిన సమస్యలను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకుంటా మన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి బోయ కమ్యూనిటీ సభ్యులు పాల్గొని, ఆయన సేవలను, రచనలను వాల్మీకి సేవలను కొనియాడారు. సమావేశంలో డిఆర్ఓ వినాయకం, వాల్మీకి సంఘ నాయకులు, పలువురు జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మహర్షి వాల్మీకి జయంతిని పురస్క రించుకొని గురువారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పూల మాల సమర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలోని కొండవీడు గ్రామంలో కల ఎంపీయూపీ పాఠశాలలో గురువారం బాలల హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏసీడీపీఓ బి నిర్మల, డీసిపియు కె శ్రీనివాస రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, పాఠశాల వైస్ చైర్మన్ వై కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు. విద్య యొక్క ప్రాముఖ్యం, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, శారీరక ఆరోగ్యం లైంగిక వేధింపుల నివారణ, తదితర అంశాలపై వివరించారు. వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అర్హులకు బీసీజీ వ్యాక్సిన్ వేయాలి

విశాలాంధ్ర- తెనాలి : గురువారం 37వ వార్డు సచివాలయంలో బీసీజీ వ్యాక్సిన్‌పై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ కె.విజయలక్ష్మి, గుంటూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టిబి ఆఫీసర్ డి.శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జ్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి.లక్ష్మానాయక్, టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధికల సూచనల మేరకు ప్రతి సోమవారం మరియు గురువారం బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. తెనాలి టిబి యూనిట్ సూపర్‌వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బిసిజి వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి అర్హులైన వారికి వ్యాక్సిన్‌వేయాలని చెప్పారు. పెద్దవారికి టీకా వేయాలని సూచించారు. ఇది కరోనా వ్యాక్సిన్ కాదని గత 100 సంవత్సరం నుండి పుట్టగానే పిల్లలకు వేసే టీకా అని ప్రజలు అపోహలు వదిలి బిసిజి టీకా వేయించుకోవాలని సూచిం చారు. క్షయ వ్యాధి నిర్మూలకు బిసిజి టీకా వేయించుకోవాలని చెప్పారు. తెనాలి పట్టణం క్షయలేని పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఎన్ఎం కె.తిరుపతమ్మ, ఆశావర్కర్ కె.విజయకుమారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యస్మరణీయులు వాల్మీకి మహర్షి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మానవ చరిత్ర ఉన్నంత కాలం మరిచిపోలేని నిత్య స్మరణీయులు వాల్మీకి మహర్షి అని కొనియాడారు మాజీమంత్రి, టీడీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. శ్రీమద్ వాల్మీకి రామాయణ మహాకావ్యం రూపంలో ఇంటింటా ఆయనను స్మరించుకుంటూనే ఉంటారని తెలిపారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తి పాటి పుల్లారావు నివాళులర్పించారు.

**పలు సంఘాల ఆధ్వర్యంలో :** రాష్ట్ర ప్రభుత్వం మహర్షి 'వాల్మీకి' జయంతి వేడుకలను అధికారికంగా ప్రకటించడమే కాకుండా ఆయా జిల్లాల్లో ఘనంగా నిర్వహించడం పట్ల ఎస్సి, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు హర్ష వ్యక్తం తెలిపారు. గురువారం పట్టణంలో గిరిజన సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గిరిజన విప్లవ వీరుడు కొమరం భీమ్ వర్ధంతి కార్యక్రమం నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బి.శ్రీను నాయక్, కొండ్రముట్ల నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## లక్ష్మణరావుకు నివాళులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్‌గా అవిరళ కృషిచేసిన మహనీ యులు జస్టిస్ అంబటి లక్ష్మణరావు మృతి పట్ల జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్య క్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో పరమ పదించడం విచారక రమన్నారు. భారతదేశ న్యాయవ్యవస్థకు వారు చేసిన సేవలు అమూల్యమై నవని, వారి నిజాయితీ, క్రమ శిక్షణ, నైతిక విలు వలు నేటి యువతకు ఎంతో ఆదర్శ నీయ మన్నారు. జన చైతన్య వేదిక నిర్వహించిన ఎన్నికల నిఘా వేదికలలో, మద్య నియంత్రణ ఉద్యమంలోనూ జస్టిస్ అంబటి లక్ష్మణరావు కీలకపాత్ర పోషించారన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో వెల్లలూరు గ్రామంలో బెల్ట్ షాపుల నిర్మూలనకు కృషి చేశారని, రైతుల సమస్య పరిష్కారం కోసం, చేనేత కార్మికుల అభ్యున్నత కోసం నిరంతరం శ్రమించారన్నారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే విజయ దీపం లక్ష్యం

## -ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట:** నేటితరం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపడానికి సుజనా ఫౌండేషన్, క్రిస్ప్ సంస్థలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. సుజన ఫౌండేషన్ మరియు క్రిస్ప్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ లు అంగన్వాడీలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో గురువారం ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్లో విజయ దీపం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ దీపం కార్యక్రమం కింద చేపట్టే కార్యక్రమాల బ్రోచర్లు అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ పది మంది విశ్రాంత ఐఏఎస్ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్వాడీ లు, పాఠశాలల్లోని బాల బాలికలు, టీచర్లు, అందరి అవసరాలకు అనుగుణంగా సరికొత్త విద్యా విధానానికి రూప కల్పన చేశారన్నారు. విద్యార్థుల శక్తి, సామర్థ్యాలను వెలికి తీసి వారికి ఇష్టమైన రంగాల్లో, రాణించేలా ప్రోత్సహించడం తద్వారా వారి జీవన జీవన నైపుణ్యాలను మెరుగుపరిచి వారికి ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా సుజనా ఫౌండేషన్, క్రిస్ప్ సంస్థలు కృషి చేస్తాయన్నారు. విజయవాడ వెస్ట్ ను బెస్ట్ గా తీర్చి దిద్దడం తన లక్ష్యమన్నారు..ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా పశ్చిమ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా చేపడుతున్న విజయ దీపం కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు. ఈ విజయ దీపం కార్యక్రమం ద్వారా ప్రైమరీ పాఠశాల, హై స్కూల్ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించి వారిలోని ప్రతిభా పాటవాలను గుర్తించి వారికి ఇష్టమైన రంగంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకునేలా ప్రోత్సహించడం, వ్యాపార అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో 35 కోట్ల మంది పేదలు దారిద్ర్య రేఖ నుంచి బయటికి వచ్చారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా ప్రజలు అనేక చోట్ల దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవల కృషి తో పాటూ ప్రజల సహకారం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించొచ్చు అన్నారు. సమిష్టిగా విజయ దీపం కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలో, దేశంలో పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని సుజనా చౌదరి హామీ ఇచ్చారు.

అనంతరం ఎంపీ బీజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ సుజనా ఫౌండేషన్ , క్రిస్ప్ సంస్థలు స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. ప్రధాని మోడీ దేశ ప్రజల్లో మార్పు తీసుకురావాలని ఎంతో కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. సమాజాభివృద్ధికి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు. పౌష్టిక ఆహార లోపం వలన శిశువుల మరణాలు జరుగుతున్నాయని అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వాలు అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ పిల్లల్లో మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నేత సోము వీర్రాజు మాట్లాడుతూ సుజనా ఫౌండేషన్ ద్వారా శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు, అంగనవాడి సెంటర్ల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసుజనా ఫౌండేషన్ సీఈవో పివి రావ్ , సుజనా ఫౌండేషన్ సలహాదారు వి శ్రీనివాసరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారులు క్రిస్ప్ ఫౌండర్ కన్నెగంటి సంధ్యారాణి, వేణుగోపాల్ రెడ్డి, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, టిడిపి నేత నాగుల్ మీరా, జనసేన నేత అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# 19న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2

**విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట:** ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్సు ఘనంగా నిర్వహించింది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు. మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్కి మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చిందన్నారు. యాంకర్ వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్తో వీక్షకుల్లో ఉత్సాహాంనింపిందన్నారు. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగిందన్నారు. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచినసన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారన్నారు.తరుణ్తో జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫామెన్స్ షోకి హైలెట్గా నిలిచాయన్నారు. ఉత్తేజకరమైన, వినోదభరితమైన, భావోద్వేగభరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు. మీప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ,సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్టాత్మక జీకుటుంబం అవార్డులు 2024 అందుకున్నక్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకావాలన్నారు.

## ఇండోర్ స్టేడియంను పరిశీలించిన శాప్ చైర్మన్

**విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ :-** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం విద్యాధరపురంలోని ఇండోర్ స్టేడియాన్ని ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు శాప్ ఎండీ పి.ఎస్. గిరీషా తో కలిసి గురువారం పరిశీలించారు. క్రీడా ప్రాంగణం పరిధిలోని స్టేడియం నిర్మాణాన్ని క్రీడాకారులకు అనుగుణంగా తీర్చి దిద్దాలని సూచించారు. అనంతరం స్టేడియం నిర్మాణ నమూనాను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. ఈ కార్య క్రమంలో శాప్ ఈ.ఈ సిద్దయ్య, డి.ఎస్.డి.ఓ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## -శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా నంబూరు వి.వి.ఐ.టి వైవా స్కూల్లో చదువుతున్నపలువురు విద్యార్థులు స్కేటింగ్లో పలు పతకాలు సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. శాప్ ద్వారా క్రీడా కారులను ప్రోత్సహించటానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. స్కేటింగ్లో విజయం సాధించటానికి కృషి చేసిన కోచ్ కె. కళ్యాణ్ ను చైర్మన్ రవి నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. విజయం సాధించిన క్రీడాకారుల వివరాలు.. ఎం.అధ్య (సిల్వర్ -3, గోల్డ్-1), వై.విజయ లక్ష్మి (సిల్వర్-2, గోల్డ్ -1), బి.కీర్తన్ సాయి ( గోల్డ్ -1, బ్రాంజ్ -1), బి.లిఖిత రెడ్డి (గోల్డ్ -1), ఎం. రోషన్ కిషన్ ( బ్రాంజ్ -1).

## టొయోటా నుంచి అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్

**విశాలాంధ్ర-గుంటూరు:** పండుగ ఉత్సాహానికి మరింత సంతోషం జోడిస్తూ, టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్, ప్రీమియంనెస్ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడింది. కస్టమర్లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ. 20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజీతో వస్తుంది.

## 'పల్లె పండగ'లో రోడ్ల పనులకు శ్రీకారం

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వ మండలంలో "పల్లె పండుగ "సందర్భంగా గురువారం నాలుగు గ్రామాల్లో 96 లక్షల రూపాయల తో 16 సిమెంట్ రహదారులకు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. యద్దనపూడిలో రెండు రహదారులకు 10 లక్షలతో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో సర్పంచ్ వాకా బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి లోయ నాగ కళావతి, పంచాయతీరాజ్ ఏఈ ఎన్ వాసుదేవరావు, వర్క్ ఇన్స్పెక్టర్ కే కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆల్ఫ్రెడ్, గ్రామస్తులు పాల్గొన్నారు. పెదపూడిలో రెండు రోడ్లకు పది లక్షల రూపాయలతో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వీరంకి తులసీదాస్, పంచాయతీ కార్యదర్శి ఏ డి వి ఎల్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు తాతా ప్రభాకరరావు, తాతా శివాజీ, పరుచూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాపవినాశనం కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు తొలగింపు

**విశాలాంధ్ర-ఘంటసాల:** ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలో కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా చెట్లు అడ్డంగా పెరగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. మలుపుల వద్ద మరింత ప్రమాదకరంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున పాపవినాశనం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో గురువారం టీడీపీ నేతలు కుంపటి చిట్టిబాబు, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) పర్యవేక్షణలో చెట్లను తొలగించారు. అవనిగడ్డ నుంచి విజయవాడ వరకు అధికారులు చొరవ తీసుకుని కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## క్రీడా వికాస కేంద్రాల అభివృద్ధికి

# కూటమి ప్రభుత్వం కృషి

**విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ :** క్రీడా వికాస కేంద్రాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. విజయవాడ భాజపా కార్యాలయంలో పార్టీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరినీ గురువారం మర్యాద పూర్వకంగా రవి నాయుడు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రీడా ప్రాధికార సంస్థ అమలు చేస్తున్న విధివిధానాలను ఆమెకు వివరించారు.రాష్ట్రంలో ఖేలో ఇండియా - శాప్ ద్వారా నిర్వహిస్తున్న క్రీడా వికాస కేంద్రాలకు నిధుల లభ్యత పూర్తిస్థాయిలో లేకపోవటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె స్పందిస్తూ శాప్ ద్వారా పూర్తిస్థాయి నివేదిక తయారు ఇస్తే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నిధులు సమకూరేందుకు కృషి చేస్తానని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం హయంలో భ్రష్టు పట్టించిన క్రిడారంగాన్ని తిరిగి పునరుద్ధరిస్తామని వివరించారు. ప్రధానంగా కొచ్ల నియామకం, ఆడుదాం ఆంధ్ర పేరుతో రూ.119 కోట్లు వృధా చేశారని వివరించారు. విశాఖపట్టణంలో క్రికెట్ హబ్, తిరుపతిలో కబడ్డీ, కాకినాడ, రాజమండ్రి వంటి పట్టణాల్లో అనుకూలమైన క్రీడలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని రవి నాయుడు పేర్కొన్నారు. అదేవిధంగా సి.ఎస్.ఆర్ ద్వారా క్రీడా కేంద్రాల అభివృద్ధి, నిర్వహణకు కార్పొరేట్ సహకారం కోరుతున్నామని

చెప్పారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల క్రీడలపై టూరిజం హబ్ ఏర్పాటు చేస్తే కనుమరుగవుతున్న క్రీడలు నేటితరం యువతకు తెలుస్తాయని ఎంపీ పురంధేశ్వరి శాప్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సరిస్తామని చైర్మన్ వివరించారు.

## యువ సంగం కోసం దరఖాస్తు ఆహ్వానం

**- దరఖాస్తులు స్వీకరణకు ఆఖరి తేది ఈ నెల 21**

**విశాలాంధ్ర-విజయవాడ:** ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) కార్యక్రమం కింద విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం యువ సంఘంలో పాల్గొనడానికి దరఖాస్తుల ఆహ్వాని స్తున్నట్లు విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశం అంతటా వేలాది మంది యువతకు తమ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఇది యువసంఘం 5వ దశ అన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లు 21 అక్టోబర్, 2024 వరకు తెరిచి ఉంటాయని, 18-30 సంవత్సరాల వయస్సు కలిగి , ఆసక్తి గల అభ్యర్థులు, ప్రధానంగా విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్/ఎన్ వైకేఎస్ వాలంటీర్లు, ఉపాధి/స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు మొదలైనవారు గడువు కంటే ముందే యువ సంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఆన్‌లైన్ కోర్సులు, నైపుణ్యాభివృద్ధి సంస్థలలో నమోదు చేసుకున్న వారితో సహా క్యాంపస్ వెలుపల అభ్యసించే యువత కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. "దాదాపు 5-7 రోజుల పాటు జరిగే ఈ పరివర్తన ప్రయాణం ద్వారా విద్యార్థులు, యువ నిపుణులు దేశం, ప్రజలు, తమ గురించి కూడా తెలుసుకోవడానికి ఇది ఒక ఉత్తేజకరమైన అవకాశంగా నిలుస్తుందన్నారు. పాల్గొనే అభ్యర్థులు , భారతదేశ వైవిధ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి, సాంస్కృతిక-సామాజిక సారూప్యతలను సవాళ్లను గుర్తించడానికి, సమస్యలను పరిష్కరించడానికి లేదా వారి వృత్తిపరమైన/విద్యా రంగాల నైపుణ్యం ద్వారా అవకాశాలను పొందేందుకు సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి, యువసంఘం అనుమతిస్తుందన్నారు. వివిధ ప్రాంతాలను గురించి తెలుసుకోవటం, అవగాహన మెరుగుపరుచుకోవడం ద్వారా భారతదేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సంబంధాలను మరింతగా పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. యువ సంఘం పర్యటనల ద్వారా, దీనిలో పాల్గొనేవారు స్థానిక వారసత్వం, భౌగోళికం, అభివృద్ధి మైలురాళ్ళు, రాష్ట్రాలు ఇటీవల సాధించిన విజయాలను లోతుగా తెలుసుకుంటారన్నారు. ఐదు విస్తృత ప్రాంతాలలో అనేక రకాలుగా అవగాహన మెరుగుపరుచుకోవడానికి ప్రోత్సహించబడుతుందని, పర్యాటకం, సాంప్రదాయాలు, అభివృద్ధి, ప్రజల నడుమ అనుసంధానం, టెక్నాలజీ తదితర అంశాలపై అనుభవపూర్వకమైన అభ్యాసంకి తోడ్పడుతుందని వివరించారు.

## ప్రాచీన కళలను పరిరక్షించాలి : ఎమ్మెల్యే మండలి

**విశాలాంధ్ర-ఘంటసాల:** ప్రాచీన భారతీయ కళలను పరిరక్షించి భావిత అందించాలని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఆకాంక్షించారు. గురువారం ఘంటసాల మండలం చిట్టూర్పులో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కృష్ణా - గుంటూరు జిల్లాల స్థాయి తాళం భజన - మురళీ కోలాటం పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది.ఈ సందర్భంగా యోగ టీచర్స్ మొవ్వ శేషప్రసన్న, నాగరాజు ఆధ్వర్యంలో పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్, చల్లపల్లి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు యోగాతో నృత్యం ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే ఎల్వీపీఈఐ నేత్ర సంరక్షణ సేవలు ప్రారంభం

**విశాలాంధ్ర-విజయవాడ:** రోగుల ఇంటివద్ద సమగ్ర నేత్ర సంరక్షణను ప్రత్యక్షంగా అందించే ఉద్దేశ్యంతో "ఎల్వీపీఈఐఏహోమ్" అనే పేరుతో ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపీఈఐ) నేత్ర వైద్య సేవలు ప్రారంభించింది. ఈ మేరకు ఎల్వీపీఈఐ స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్‌తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ సందర్భంగా ఎల్వీపీఈఐ ప్రతినిధి డా ప్రశాంత్ గర్గ్, స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ ప్రతినిధి కరుణా భాటియా మాట్లాడుతూ ముఖ్యంగా వృద్ధులు, చలన సంబంధిత సమస్యలున్నవారికి నాణ్యమైన కంటి ఆరోగ్య సంరక్షణ అందు బాటును వృద్ధి చేయడానికి "సీయింగ్ ఈజ్ బిలీవింగ్" కార్యక్రమంపట్ల బ్యాంక్ నిబద్ధతలో ఈ కార్యక్రమం ఒక కీలక భాగం అన్నారు. వృద్ధుల సంరక్షణలో పెరుగుతున్న డిమాండ్ తీర్చడానికి, సాంప్రదాయక ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై ఒత్తిడిని తగ్గించడానికి ఎల్వీపీఈఐ ప్రాంగణంలు నుంచి నడపబడే ఎల్వీపీఈఐఏ హోమ్ వంటి వినూత్న ఆరోగ్య సంరక్షణా నమూనాలు కీలకమైనవిగా చెప్పారు. ఈ సేవలు సంస్థకు ఒక ఫోన్ కాల్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చునని, దాని తరువాత శిక్షణపొందిన ఒక విజన్ టెక్నీషియన్ లేదా ఆప్టోమెట్రిస్ట్ రోగి ఇంటిని సందర్శించి, ఒక సమగ్ర కంటి పరీక్ష చేస్తారని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కి శ్రీచైతన్య ప్రిన్సిపల్ విరాళం



**విశాలాంధ్ర-విజయవాడ:** విజయవాడలోని చుట్ట గుంటలోని శ్రీచైతన్య కళాశాల రవీంద్రనాథ్ ఠాగూర్ క్యాంపస్ ప్రిన్సిపల్ నిజాంపట్నం గోకర్ణేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి విజయవాడ వరద బాధితుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కి తన సొంత డబ్బులను రూ.10వేలు విరాళంగా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోకర్ణేశ్వరరావును అభినందించారు.

## సిలికానాంధ్రసంజీవిని వైద్యాలయంలో నేడు వైద్య సేవలు

**విశాలాంధ్ర-కూచిపూడి :** మొవ్వమండలం కూచిపూడి లోనీరవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయం ఆరవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పలు విభాగాలలో ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నట్లు ఆ వైద్యాలయం ఏవో (పరిపాలన అధికారి) జొన్నలగడ్డ హనుమ కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జనరల్ మెడికల్ విభాగం, జనరల్ సర్జరీ విభాగం, షుగర్ వ్యాధి విభాగం గైనకాలజీ (స్త్రీల) విభాగం చిన్నపిల్లల విభాగం లలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని అలాగే మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎముకలు కీళ్ల విభాగం, నరాల వైద్య విభాగం చెవి గొంతు వైద్య విభాగం చర్మవ్యాధులు విభాగం లలో ఉచిత వైద్య సేవలు అందజేస్తామని పేర్కొన్నారు దీనిలో డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు, రక్త పరీక్షలు, ఎక్సరే, మందులు ఉచితంగా అందిస్తామని అలాగే సర్జరీలు అవసరమైన వారికి ఆరోగ్య శ్రీద్వారా ఉచితంగా చేస్తామని వివరించారు.

## యువత వాల్మీకి ని ఆదర్శంగా తీసుకోవాలి

**విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ :** నేటితరం యువత వాల్మీకి ని ఆదర్శంగా తీసుకోవాలని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతిని శాప్ ఎండీ పి.ఎస్ గిరీషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని లోకానికి చాటిన వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. అనంతరం అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మెరుగైన వసతులు

**విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ :** క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) పనిచేస్తుందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. స్కల్లింగ్ అండ్ రోయింగ్(వాటర్ స్పోర్ట్స్) క్రీడలో నేషనల్స్ కు సెలెక్ట్ అయిన క్రీడాకారులు శాప్ చైర్మన్ ను గురువారం కలిశారు. ఈ సందర్భంగా నేషనల్స్ కు సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఎమ్.కుషల్, ఎల్.రామ్ నాయక్ లను శాప్ చైర్మన్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని, శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని శాప్ చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ,కోచ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఎంపీ కేశినేని అభినందనలు : శాప్ కార్యాలయానికి విచ్చేసిన విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని కూడా రోయింగ్ క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఎంపీ చిన్ని అభినందించారు.

## శాప్ చైర్మన్ నీ సత్కరించిన ఎంపీ కేశినేని చిన్ని

**విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ :** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడుని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని గారు గురువారం సత్కరించారు. విజయవాడలోని శాప్ కార్యాలయానికి కేశినేని చిన్ని విచ్చేసి చైర్మన్ గారిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ కూడా ఎంపీ కేశినేని చిన్నికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.